సాక్షి

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం । 14 । జనవరి । 2024



సోమశిలలో 30.725 టీఎంసీల నిల్వ

సోమశిల: జలాశయంలో శనివారం సాయంత్రానికి 30.725 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలాశయానికి 10 క్యూసెక్కుల వరద వస్తోంది. జలాశయం నుంచి 2,850 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు)	రూ.64,610
22 క్యారెట్ల ఆర్నమెంట్ (గ్రా)	రూ.5,802
మూడు శాతం జీఎస్టీతో	రూ.5,976
నవర (8 గ్రాములు)	రూ.47,808

గరిష్టం/కనిష్టం
29.9 /23.6

వాతావరణం

శనివారం గాలిలో తేమ 60 శాతం ఉంది. ఉష్ణోగ్రతలు క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. ఆదివారం ఎలాం మార్పులు ఉండకపోవచ్చని వాతావరణశాఖ తెలిపింది.

న్యూస్‌రీల్

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక

- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



నెల్లూరు(దర్గామిట్ట): సంక్రాంతి పండగ తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాలను పురస్కరించుకుని మంత్రి ప్రజలకు శనివారం శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి పాడిపంటలతో అన్నదాతలు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎంగా అధికారం చేపట్టి సుపరిపాలన అందించాలని ఆకాంక్షించారు.

భోగభాగ్యాలతో విలసిల్లాలి

- రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



నెల్లూరు(దర్గామిట్ట): తెలుగు సంప్రదాయానికి ప్రతీక అయిన ఈ సంక్రాంతి పండగను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని, ఈ ఏడాది ప్రజలు భోగభాగ్యాలతో విలసిల్లాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని జిల్లా ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో ఈ సంక్రాంతి ఆనందం నింపాలని ఆకాంక్షించారు.

సిరి సంపదలు నిండాలి

- కలెక్టర్ ఎం హరినారాయణన్



నెల్లూరు(దర్గామిట్ట): జిల్లా ప్రజలు భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుతూ కలెక్టర్ ఎం.హరినారాయణన్ శనివారం సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. గతేడాది జిల్లా అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో పయనించిందని, ఈ ఏడాది కూడా జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ అందించేందుకు కృషి చేయాలని తెలిపారు.

నేడు రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ రాక

నెల్లూరు(దర్గామిట్ట): రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మరుముడి విక్టర్ ప్రసాద్ ఆదివారం నెల్లూరుకు రానున్నట్లు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ సదారావు శనివారం తెలిపారు. తిరుపతికి వెళుతూ మార్గమధ్యంలో మధ్యాహ్నం నెల్లూరులో బస చేస్తారని తెలిపారు. విలేకరుల సమావేశం అనంతరం తిరుపతికి బయలుదేరి వెళతారు.

కుటుంబం అదృశ్యం

నెల్లూరు(క్రైమ్): అప్పుల బాధలు తట్టుకోలేక దంపతులు తమ ఇద్దరు పిల్లలతో కలిసి అదృశ్యమైన ఘటనపై బాలాజీనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు.. చిల్డ్రన్స్‌పార్కు సాయిబాబాగుడి సమీపంలో కె.మనోహర్ - సుజిత దంపతులు నివాసం ఉంటున్నారు. వారికి మధుహాస్య, అనఘదత్తసాయి పిల్లలు. మనోహర్ బిట్‌కాయిన్‌కు డబ్బులు పెట్టి నష్టపోయి అప్పుల పాలయ్యాడు. అప్పుల బాధలు తాళలేక తన భార్య, పిల్లలతో కలిసి ఇంట్లో నుంచి ఎటో వెళ్లిపోయారు. ఈ నెల 12న కొడవలూరు మండలం గండవరంలో ఉంటున్న మనోహర్ తండ్రి పెద్దపుల్లయ్య కుమారుడి ఇంటికి వచ్చి చూడగా వారు కనిపించకపోవడంతో శనివారం రాత్రి బాలాజీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిమ్మ మార్కెట్‌కు సెలవు

పొదలకూరు : స్థానిక నిమ్మమార్కెట్ యార్డుకు సంక్రాంతి సందర్భంగా సోమవారం నుంచి వరుసగా మూడు రోజులపాటు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ అసోసియేషన్ ట్రెజరర్ మెంతెం బాలకృష్ణారెడ్డి శనివారం తెలిపారు. సంక్రాంతి, కనుమ సందర్భంగా సోమ, మంగళ వారాల్లో సెలవు ప్రకటించామని, బుధవారం యార్డుకు యథావిధిగా సెలవు ఉన్నందున వరుసగా 3 రోజులు యార్డు మూసివేస్తున్నట్లు తెలిపారు.



మాగుంట లేఅవుట్ ప్రాంతంలో ముందస్తుగా భోగి మంట వేసిన విద్యార్థినులు



భోగి మంట వేసేందుకు తాటాకులు కొనుగోలు తీసుకెళుతున్న నగరవాసులు



కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్న పూల మార్కెట్

ఫొటోలు – సాక్షి ఫొటోగ్రాఫర్

సింహపురిలో సంక్రాంతి సందడి

సింహపురిలో సంక్రాంతి కొత్త శోభను తెచ్చింది. నేడు భోగి, రేపు మకర సంక్రాంతి, ఎల్లుండి కనుమ పండగలను జరుపుకోనున్న నేపథ్యంలో దూర ప్రాంతాల్లో ఉద్యోగాలు, పలు రకాల ఉపాధి పనుల కోసం వెళ్లిన వారు వారి స్వస్థలాలకు చేరుకున్నారు. ఇంటిల్లిపాది కుటుంబసభ్యులు, బంధువులు, మిత్రులతో సంబరాలు చేసుకునేందుకు సిద్ధమయ్యారు. భోగభాగ్యాలతో విలసిల్లేలా ఆదివారం భోగి పండగ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. సోమవారం పెద్దల పండగ మకర సంక్రాంతిని సంప్రదాయబద్ధంగా జరుపుకోనున్నారు. మంగళవారం పాడిపంటలు వృద్ధి చెందేలా పశుసంపదను పూజిస్తూ కనుమ పండగ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం నెల్లూరు పూల మార్కెట్ కొనుగోలుదారులతో కిటకిటలాడింది. నగరవాసులు భోగి మంటలు వేసేందుకు తాటాకులు కొనుగోలు చేస్తూ కనిపించారు. మాగుంటలేఅవుట్‌లో విద్యార్థినులు ముందస్తుగా భోగి మంటలు వేసి సంబరాలు చేసుకున్నారు.

– నెల్లూరు(బృందావనం)

3వ ర్యాంకు కందుకూరు



మెరుగైన పారిశుద్ధ్యమే లక్ష్యంగా.. ప్రజారోగ్యమే ధ్యేయంగా కందుకూరు మున్సిపాలిటీ ముందుకుసాగుతోంది. ఇందుకోసం అధికారులు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నారు. ప్రతి ఇంటి నుంచి, దుకాణాల నుంచి పక్కాగా చెత్తను సేకరించి తరలిస్తున్నారు. మరుగుదొడ్ల వినియోగం, ప్లాస్టిక్ నిషేధం విషయంలోనూ విజయవంతమయ్యారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా ప్రకటించే స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల్లో మూడేళ్లు వరుసగా టాప్ ర్యాంక్ సాధించడమే ఇందుకు నిదర్శనం. ఈ ఏడాది కూడా మూడో ర్యాంక్ సాధించి తమ మున్సిపాలిటీని అగ్రస్థానంలో నిలిపారు అక్కడి అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది, ప్రజలు.

స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల్లో రాష్ట్రస్థాయిలో ముందంజ

- టాప్‌లో వరుసగా మూడోసారి
- 2023వ సంవత్సరంలోనూ సత్తాచాటిన మున్సిపాలిటీ
- మూడుసార్లు టాప్‌-5లో నిలిచిన కందుకూరు

కందుకూరు: పారిశుద్ధ్య నిర్వహణలో కందుకూరు మున్సిపాలిటీ రాష్ట్రస్థాయిలో ఆదర్శ మున్సిపాలిటీగా నిలిచింది. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల్లో వరుసగా మూడోసారి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించడమే ఇందుకు నిదర్శనం. వరుసగా గత మూడు సంవత్సరాలుగా ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల్లో టాప్‌-5 మున్సిపాలిటీల్లో నిలుస్తోంది. బుధవారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల్లో కందుకూరు మున్సిపాలిటీ రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకును సాధించి ప్రత్యేకత చాటుకుంది. గ్రేడ్‌-2 మున్సిపాలిటీల విభాగంలో కందుకూరు కన్నా ముందు పులివెందుల, బొబ్బిలి ఒకటి, రెండు స్థానాల్లో నిలిస్తే కందుకూరు 3వ ర్యాంకు సాధించడం గమనార్హం. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల్లో కేటాయించే స్కోర్ విభాగంలోనూ జిల్లాలో కందుకూరు మున్సిపాలిటీదే టాప్‌స్కోర్ కావడం గమనార్హం.

రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకు

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మెరుగైన పారిశుద్ధ్యం సాధించే మున్సిపాలిటీలకు ప్రతి ఏడాది కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకులు కేటాయిస్తోంది. దీనికి గాను ఆయా మున్సిపాలిటీలను గ్రేడ్‌ల వారీగా విభజించి సర్వే నిర్వహించి మెరుగైన ఫలితాలు సాధించిన మున్సిపాలిటీలకు ర్యాంకులను ప్రకటిస్తోంది. ఇందుకోసం పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు తీసుకుంటున్న చర్యలు, అనుసరిస్తున్న విధానాలను పరిగణనలోకి తీసుకుంటోంది. ప్రధానంగా చెత్త సేకరణ, నిర్వహణ, మరుగుదొడ్ల వినియోగం, స్థానిక ప్రజల సంతృప్తి స్థాయిని అంచనా వేసి ర్యాంకులను కేటాయిస్తోంది. 50 వేల నుంచి లక్ష జనాభా గల మున్సిపాలిటీల (గ్రేడ్‌-2) విభాగంలో కందుకూరు మున్సిపాలిటీ మూడేళ్లుగా టాప్ ర్యాంకు సాధిస్తోంది. 2023 స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల్లో రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకును కైవసం చేసుకుంది. మొత్తం 9,500 మార్కులకు ఈ సర్వే నిర్వహించగా కందుకూరు మున్సిపాలిటీ 4,619 మార్కులు సాధించి రాష్ట్రంలో 3వ స్థానంలో నిలవడం గమనార్హం. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సొంత నియోజకవర్గం పులివెందుల మున్సిపాలిటీ మొదటి ర్యాంకు, బొబ్బిలి మున్సిపాలిటీ 2వ ర్యాంకులతో ముందున్నాయి. ఇక జిల్లాలో నెల్లూరు కార్పొరేషన్ మినహా కందుకూరు మున్సిపాలిటీ సాధించిన మార్కులు అత్యధికం కావడం గమనార్హం. ఏడాదికి ఏడాది తన ర్యాంకును మెరుగుపరుచుకుంటోంది. 2020 స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకులో రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంకు సాధించగా, 2022లో 4వ ర్యాంకు, 2023 ఏడాదికి ప్రకటించిన ర్యాంకుల్లో 3వ ర్యాంకు సాధించడం గమనార్హం. కరోనా విపత్తు నేపథ్యంలో 2021 ర్యాంకులను కేంద్ర ప్రకటించలేదు.



కందుకూరు మున్సిపల్ కార్యాలయం

స్వచ్ఛ సర్వేక్షణ్ రాష్ట్రస్థాయి ర్యాంకులు

2020లో	- 5వ ర్యాంకు
2022లో	- 4వ ర్యాంకు
2023లో	- 3వ ర్యాంకు

కరోనా నేపథ్యంలో 2021 ర్యాంకులను కేంద్రం ప్రకటించలేదు.

పటిష్ట ప్రణాళికలు

కందుకూరు మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం మెరుగుకు అధికారులు పటిష్టమైన ప్రణాళికలు అమలు చేస్తున్నారు. ప్రస్తుతం కందుకూరు మున్సిపాలిటీలో 70 వేల వరకు జనాభా ఉంటారని అంచనా. వీరి నుంచి ప్రతి రోజూ 26 టన్నుల చెత్త పోగవుతోంది. ఈ చెత్తను సేకరించేందుకు మున్సిపాలిటీలో 143 మంది కార్మికులు ప్రస్తుతం పని చేస్తున్నారు. ప్రతి రోజూ అన్ని వీధుల్లో చెత్త సేకరణ వాహనాల ద్వారా ప్రతి ఇంటి నుంచి, దుకాణాల నుంచి వచ్చే చెత్తను పక్కాగా సేకరించేలా చర్యలు తీసుకుంటున్నారు. అలాగే పట్టణంలో ప్లాస్టిక్‌ను నిషేధించారు. ప్లాస్టిక్‌ను విక్రయించినా, వినియోగించినా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అలాగే మరుగుదొడ్ల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించి, ప్రధానంగా మురికివాడల్లో వీటిని వినియోగంలోకి తేవడంలో విజయవంతమయ్యారు. దీంతో ఈ మున్సిపాలిటీ ఓడీఎఫ్ ప్లస్ కేటగిరీలో నిలిచింది. దీంతోపాటు స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేకు అవసరమైన డాక్యుమెంటేషన్ పూర్తి చేయడంలోనూ ముందుంటున్నారు. ఇక ప్రజల నుంచి తీసుకుంటున్న అభిప్రాయం కూడా మెరుగ్గా ఉండడంతో కందుకూరు మున్సిపాలిటీ వరుసగా రాష్ట్రస్థాయి ర్యాంకు సాధిస్తూ సత్తా చాటుతోంది. ఇలా ర్యాంకులు సాధించడంతోపాటు క్లీన్ మున్సిపాలిటీగా ప్రశంసలు అందుకుంటోంది.

> **మరోసారి రాష్ట్రస్థాయి ర్యాంకు రావడం సంతోషకరం**
>
> స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల్లో వరుసగా రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం సంతోషంగా ఉంది. 2023 స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల్లో రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకు వచ్చింది. ఇందులో పారిశుద్ధ్య కార్మికుల శ్రమతోపాటు, అధికారుల కృషి, ప్రజల సహకారం ఎంతో ఉంది. ఇదే ఉత్సాహంతో మున్సిపాలిటీలో మరింత మెరుగైన పారిశుద్ధ్యానికి కృషి చేస్తాం. ప్రజలు కూడా మున్సిపల్ అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.
>
> – ఎస్.మనోహర్, మున్సిపల్ కమిషనర్, కందుకూరు

ఘనంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

ఆత్మకూరు: స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆత్మకూరు పట్టణంలో శనివారం ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, జేసీఎస్ కన్వీనర్లు డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, వల్లభనేని రాజేంద్రనాయుడు, పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి తదితరులు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యువజన విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఆంద్రా రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, షేక్ మహమ్మద్‌రఫీ పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని 7, 8 వార్డుల్లో కౌన్సిలర్లు సయ్యద్ నౌషాద్‌బేగం, పచ్చలపల్లి రాధిక ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఆత్మకూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నాయకులు భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎస్టీ కాలనీ మహిళలకు చీరలు పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు. స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిండికేట్ ఫార్మర్స్ సొసైటీ మాజీ చైర్మన్ నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, ఇందూరు వెంకటరమణారెడ్డి, మదమంచి వెంకటరత్నం, బాలఅంకయ్య, హరికిషోర్‌రెడ్డి, గడ్డం శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గిరిజనకాలనీలో దుస్తులు పంపిణీ చేస్తున్న నాయకులు

నెల రోజులుగా రెక్కీ.. ఆపై దోపిడీ

- తొమ్మిది మంది నిందితుల అరెస్ట్
- ఆర్థిక ఇబ్బందులే దోపిడీకి కారణం

నెల్లూరు(క్రైమ్): ఆర్థిక ఇబ్బందులను తీర్చుకునేందుకు బంగారు లైన్ వ్యాపారిని లక్ష్యంగా చేసుకుని దోపిడీకి పథక రచన చేశారు. నెల రోజులుగా రెక్కీ వేసి తన అన్నతో కలిసి ఇంటికి వెళుతున్న వ్యాపారిపై దాడి చేసి బంగారు ఆభరణాలు, నగదు దోచుకెళ్లారు. నగదును పంచుకుని బంగారు ఆభరణాలను విక్రయించేందుకు వెళ్లే క్రమంలో నిందితులు పోలీసులకు చిక్కారు. వారంతా తిరుపతి జిల్లా వాసులే. శనివారం నగరంలోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ కె.తిరుమలేశ్వరరెడ్డి నిందితుల వివరాలను వెల్లడించారు. నాయుడుపేట మండలం అన్నమేడు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు గతంలో నాయుడుపేటలోని ఓ బంగారు దుకాణంలో గుమాస్తాగా చేసి కోవిడ్ సమయంలో పనిమానేశాడు. ప్రస్తుతం గూడూరులో ఎర్రగడ్డల వ్యాపారం చేస్తున్నాడు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండడంతో ఎలాగైనా ఇబ్బందులను తొలగించుకోవాలని బంగారు లైన్ బిజినెస్ చేసేవారిపై దాడి చేసి నగలు దోచేస్తే కష్టాలు తీరిపోతాయని నిర్ణయించుకున్నాడు. నెల్లూరు వేదాయపాళెంలో ఉంటున్న తన పెద్దనాన్న కుమారుడు తిరుపాల్, వాకాడు మండలం కొండాపురానికి చెందిన కె.సుబ్రహ్మణ్యం, ఓజిలి మండలం పున్నేపల్లి గ్రామానికి చెందిన నాగేంద్రబాబు, అతని వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్న చిట్టేడుకు చెందిన వంశీ, అదే గ్రామానికి చెందిన జగదీష్, నరేంద్ర, పాపయ్య, విద్యానగర్‌కు చెందిన మణిదీప్ అలియాస్ చంటిలతో కలిసి గతేడాది డిసెంబర్‌లో దోపిడీకి పథక రచన చేశారు. ప్రతి శనివారం నెల్లూరు నుంచి బంగారు వ్యాపారి హరికోటేశ్వరరావు గూడూరుకు వచ్చి ఖాతా అంగళ్లకు బంగారు ఆభరణాలను ఇచ్చి, బకాయి తాలూకు నగదు తీసుకెళ్లడాన్ని వెంకటేశ్వర్లు గుర్తించారు. ఈ నెల 6వ తేదీన హరికోటేశ్వరరావు గూడూరుకు రాగా అతనిని వెంబడించారు. వ్యాపారి బంగారు ఆభరణాలను దుకాణాల్లో విక్రయించారు. బకాయి తాలూకు రూ.10 లక్షలు, మిగిలిన 1,750 గ్రాముల బంగారు ఆభరణాలను తీసుకుని బస్సులో నెల్లూరుకు బయలుదేరాడు. నిందితులు 2 బైక్‌లు, కారులో వెంబడించి నెల్లూరులో బైక్‌పై తన అన్నతో కలిసి ఇంటికి వెళుతుండగా మినీబైపాస్‌లో జగదీష్, పాపయ్య, నరేంద్ర బైక్‌పై వచ్చి అడ్డుకుని దాడి చేసి నగల బ్యాగ్‌ను దోచుకుని పరారయ్యారు. బాధిత వ్యాపారి ఫిర్యాదు మేరకు బాలాజీనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. శనివారం బంగారు ఆభరణాలను చెన్నైలో విక్రయించి తద్వారా వచ్చిన నగదును పంచుకోవాలని నిర్ణయించుకున్నారు. ఎస్పీ డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి పర్యవేక్షణలో పోలీసు అధికారులు, సిబ్బంది శనివారం చిల్లకూరు మండలం కోట క్రాస్ రోడ్డు వద్ద నిందితులు బంగారు ఆభరణాలతో ఉండగా అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.90.58 లక్షలు విలువ చేసే 1,758 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.2.30 లక్షల సొత్తు, దోపిడీకి వినియోగించిన కారు, 2 బైక్‌లు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. దోపిడీ కేసు ఛేదించిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

క్లుప్తంగా

ఎమ్మెల్సీకి పరామర్శ



ఎమ్మెల్సీని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ప్రసన్న

నెల్లూరు(సెంట్రల్): ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని నగరంలోని ఆయన నివాసంలో కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి శనివారం పరామర్శించారు. ఆయన వెంట డీఏఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, డీసీసీబీ చైర్మన్ వీరి చలపతిరావు ఉన్నారు.

నిమ్మ ధరలు (కిలో)



పెద్దవి	: రూ.34
సన్నవి	: రూ.25
పండ్లు	: రూ.15

అవినీతికి కేరాఫ్ సోమిరెడ్డి



రైతుభరోసా కేంద్రం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కాకాణి

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి

తోటపల్లిగూడూరు: గత టీడీపీ ప్రభుత్వ హయాంలో వ్యవసాయశాఖ మంత్రిగా రైతులను అడ్డంగా దోచుకుని అవినీతికి కేరాఫ్‌గా మారిన సోమిరెడ్డి తనపై ఆరోపణ చేయడం సిగ్గుచేటు అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. తోటపల్లి గ్రామ సచివాలయం పరిధిలో శనివారం ఆయన పర్యటించారు. నూతనంగా నిర్మించిన రైతుభరోసా కేంద్రం, సీసీరోడ్లు, డ్రెయినేజీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ సోమిరెడ్డి వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్న సమయంలో దళారులు, వ్యాపారుల వద్ద ముడుపులు మింగి ధాన్యానికి గిట్టుబాటు ధర అందించకుండా రైతుల నడ్డి విరిచారని ఆరోపించారు. తనకు అలా ముడుపులు తీసుకునే అలవాటు లేదు కాబట్టే గత రెండేళ్లగా రైతులు పండించిన ధాన్యానికి మంచి గిట్టుబాటు ధర లభించిందన్నారు. విద్యుత్ బిల్లుల విషయంలో ఆక్వా రైతులకు యూనిట్‌ను రూ.1.50కే అందిస్తున్నా సోమిరెడ్డి చేస్తున్న రాద్ధాంతం రైతుల ముందు రక్తి కట్టడం లేదన్నారు. 50 శాతం సబ్సిడీపై అందించే ట్రాక్టర్ల విషయంలోనూ పూర్తిగా రైతుకే స్వేచ్ఛనిస్తూ ఎక్కడ కొనుగోలు చేసినా, ఏ కంపెనీది కొనుగోలు చేసినా సబ్సిడీ మొత్తాన్ని వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. అసైన్‌మెంట్ భూముల పట్టాల పంపిణీకి సంబంధించి రైతులకు పూర్తి స్థాయిలో న్యాయం చేశామన్నారు. గత ప్రభుత్వంలో వ్యవసాయశాఖ మంత్రిగా నీ హయాంలో, ప్రస్తుతం వ్యవసాయ శాఖ మంత్రిగా తన హయాంలో రైతులకు చేకూరిన లబ్ధిపై దమ్ముంటే సోమిరెడ్డి చర్చకు రావాలని మంత్రి కాకాణి సవాల్ విసిరారు. ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, జెడ్పీటీసీ సభ్యురాలు ఎంబేటి శేషమ్మ, ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్‌ఫెడరేషన్ చైర్మన్ చిల్లకూరు సుధీర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి ఇసనాక రమేష్‌రెడ్డి, మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్యగౌడ్ పాల్గొన్నారు.

సర్వేపల్లి కాలువలో యువకుడి గల్లంతు

నెల్లూరు(క్రైమ్): ప్రమాదవశాత్తు సర్వేపల్లి కాలువలో జారిపడి యువకుడు గల్లంతైన ఘటనపై నవాబుపేట పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్ తూర్పువైపు ఎదురుగా సర్వేపల్లి కాలువ ఒడ్డుపైనున్న ఖాళీ స్థలంలో మురళీకృష్ణ నర్సరీ నిర్వహిస్తున్నారు. ఆయనకు కోనసీమ జిల్లా కే గంగవరం మండలం ఉరుముడి గ్రామానికి చెందిన ఎస్ భగవాన్(25) బంధువు. గత కొంత కాలంగా భగవాన్ నర్సరీలో పనిచేస్తూ అక్కడే ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి భగవాన్ భోజనం చేసి చేతులు కడుక్కునే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి సర్వేపల్లి కాలువలో పడి గల్లంతయ్యాడు. నర్సరీలోని సహచరులు కాలువలో దూకి గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేకుండాపోయింది. ఈ ఘటనపై నర్సరీ యజమాని శనివారం నవాబుపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్ ఎం బాబి, ఎస్సై రెహమాన్ ఘటనా స్థలానికి చేరుకుని ఈతగాళ్ల సాయంతో కాలువలో గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి వరకు భగవాన్ ఆచూకీ తెలియరాలేదు.

ఇళ్ల పట్టాలిచ్చి మాట నిలబెట్టుకున్నాం



ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్

- నగర ఎమ్మెల్యే పీ అనిల్‌కుమార్

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని సర్వేపల్లి కాలువ కట్టపై ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న వారికి ఇళ్ల పట్టాలిచ్చి మాట నిలబెట్టుకున్నామని నగర ఎమ్మెల్యే పీ అనిల్‌కుమార్ అన్నారు. నగరంలోని ఆదిత్యనగర్‌లోని ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పార్కులో 15,16 డివిజన్లకు సంబంధించిన గుర్రాల మడుగు సంఘం, తుమ్మలకట్ట సంఘం, నక్కలపల్లి సంఘం, సీఆర్పీడొంకవాసులకు ఇళ్ల పట్టాలను శనివారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వేపల్లి కాలువ కట్టపై నివాసం ఉంటున్న దాదాపు 300 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో కాలువ గట్లపై మార్కింగ్ వేసి ఇళ్లను తొలగించేందుకు యత్నించగా, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క ఇల్లు కూడా తొలగించకుండా ఇళ్ల పట్టాలను అందజేసి శాశ్వత పరిష్కారం చూపి మాట నిలబెట్టుకున్నామన్నారు. గతంలో కాలువ గట్టు ఎలా ఉందో, ప్రస్తుతం ఎలా ఉందో అందరికీ తెలుసునన్నారు. ఇళ్లలోని మురుగు వెళ్లేందుకు అండర్ డ్రైనేజీ నిర్మించి కనెక్టింగ్ రోడ్ల పనులను మరో 20 రోజుల్లో ప్రారంభిస్తామన్నారు. సర్వేపల్లి కాలువ పనులు మొదలు పెట్టినప్పుడు ఇళ్లు తొలగిస్తామని కొందరు కోర్టుకు కూడా వెళ్లగా, స్థలం చూపించి ఖాళీ చేయించాలని కోర్టు ఆదేశాలిచ్చిందని గుర్తుచేశారు. కానీ ఎవరికి ఇబ్బంది లేకుండా ఒక్క ఇల్లు కూడా తొలగించకుండా పార్టీలకతీతంగా అందరికీ ఇళ్ల పట్టాలు ఇస్తూ కాలువ గోడ పనులు చేపట్టామన్నారు. ఎవరైనా మాటలు చెప్పడం తేలికని, పనులు చేసే సమయంలో ఎన్నో పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. నాలుగున్నరేళ్లలో ఒక్కసారి కూడా నియోజకవర్గంలోని ఎవరిని పట్టించుకోని నారాయణ ఈ మధ్య వచ్చి మీరు వస్తేనే మా భవిష్యత్తు అని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. తనకు వ్యాపారాలు లేవని, తాను ప్రజల మధ్యనే తిరుగుతూ అందుబాటులో ఉండే వ్యక్తినన్నారు. మీకు మంచి చేశానని అనిపిస్తేనే రాబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు. కార్పొరేటర్లు గణేశం సుజాత, వేనాటి శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు



బ్రాయిలర్ (లైవ్) :	113	బ్రాయిలర్ స్కిన్‌లెస్ :	230
లేయర్ (లైవ్) :	85		
బ్రాయిలర్ చికెన్ :	206	లేయర్ చికెన్ :	145

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (SAMB-II), హైదరాబాద్
1వ అంతస్తు, డి.నం.3-4-1013/ఎ, 1వ అంతస్తు, CAC, TSRTC బస్‌స్టేషన్, కాచిగూడ, హైదరాబాద్.
టెలిఫోన్: 040-23147100 నుండి 23147107, ఇ-మెయిల్ ఐడి: sbi.18359@sbi.co.in.

అధీకృత అధికారి వివరాలు: పేరు: శ్రీ టి.వీరభద్రరావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్,
ఇ-మెయిల్ ఐడి : sbi.18359@sbi.co.in, మొబైల్ నం.8688851234, ల్యాండ్ లైన్ నం. (కార్యాలయం) : 040-23147107

స్థిరాస్తుల అమ్మకం కోసం అమ్మకం ప్రకటన

అనుబంధం-IV A (రూల్ 8(6)లోని నిబంధనలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/చార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా/ భౌతికంగా స్వాధీనంలోకి తీసుకోబడినవి. అవి మెసర్స్ సౌభాగ్యలక్ష్మి రా & బాయిల్డ్ రైస్ మిల్, సర్వే నం. 226/2, నవలక్ గార్డెన్స్, మైపాడు రోడ్, నెల్లూరు-524 002 మరియు 1) శ్రీ వడ్లమూడి గోపాల్ నాయుడు, 2) శ్రీ వడ్లమూడి వెంకటేశ్వర రావు, 3) శ్రీమతి వడ్లమూడి సురేఖ, 4) శ్రీమతి వడ్లమూడి పూర్ణిమ, క్ర.సం.1 నుండి 4 వారందరి నివాసం: డి.నం. 3-1241/1, నాగేంద్ర నగర్, శెట్టిగుంట రోడ్, నెల్లూరు, పిన్ నం. 524004, 5) శ్రీమతి మాదాల లావణ్య, 6) శ్రీమతి వడ్లమూడి ప్రవీణ, ఇరువురి నివాసం: డి.నం. 25-2-360, న్యూ మిలటరీ కాలనీ, చర్చ్ ఎదురుగా, పొదలకూరు రోడ్, నెల్లూరు, పిన్ నం. 524004, 7) శ్రీమతి బొల్లినేని సునీత, డి.నం. 3-124/1, నాగేంద్ర నగర్, నాగులపుట్ట, శెట్టిగుంట రోడ్ నెల్లూరు, పిన్ నం. 524002 (గ్యారంటార్లు) మరియు 8) మెసర్స్ శ్రీ సౌభాగ్యలక్ష్మి ప్యాడీ బాయిలింగ్ ఇండస్ట్రీస్, సర్వే నం. 228/2, నవలక్ గార్డెన్స్, మైపాడు రోడ్, నెల్లూరు-524 002, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, ఆం.ప్ర., 9) మెసర్స్ శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి రైస్ మిల్, సర్వే నం. 228/2-1, నవలక్ గార్డెన్స్, మైపాడు రోడ్, నెల్లూరు-524 002, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, ఆం.ప్ర. (కార్పొరేట్ గ్యారంటార్లు) వారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయిపడిన 11.01.2024 నాటికి రూ. 44,61,55,060/- (నలభై నాలుగు కోట్ల అరవై ఒక్క లక్షల యాభై ఐదు వేల అరవై రూపాయలు మాత్రమే) + వర్తింపచేయని వడ్డీ + ఆ తరువాత చేసుకున్న రికవరీలను తగ్గించి ఛార్జీలు + అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైనవాటితో రాబట్టుకొనుటకు 31.01.2024న "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికపై విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)కు/ గ్యారంటార్(లు)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

స్థిరాస్తుల వివరణ

అస్తి నం.1 : A. టైటిల్ డీడ్ నం.1497/2010 తేది: 31-03-2010 డాక్యుమెంట్ ప్రకారం M/s. సౌభాగ్యలక్ష్మి రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్ యొక్క భూమి.
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, ప్రస్తుతం స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు రూరల్ మండలం, అల్లీపురం మజర, నవలాకుల గార్డెన్స్ పంచాయతీ, ప్రస్తుతం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నెల్లూరు సిటీ ఈ సౌభాగ్యలక్ష్మి రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్ స్థలంలో ఎ.2.68 సెంట్లు లేదా 12971.2 చ.గ.ల విస్తీర్ణం కలిగి ఉండి సర్వే నం.లు 223/2C, 223/2B 228/2-1, 228/2, 218/2 లోని నవలాకుల గార్డెన్స్. సరిహద్దులు: **తూర్పు:** డొంక, **దక్షిణం:** శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి రైస్ మిల్, **పశ్చిమం:** శ్రీ సౌభాగ్యలక్ష్మి ప్యాడీ బాయిలింగ్ ఇండస్ట్రీస్, **ఉత్తరం:** శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి కృష్ణ సాయి రైస్ మిల్ ఆస్తి.
B. టైటిల్ డీడ్ నం.1499/2010 తేది: 31-03-2010 డాక్యుమెంట్ ప్రకారం M/s. శ్రీ సౌభాగ్యలక్ష్మి ప్యాడీ బాయిలింగ్ ఇండస్ట్రీస్ యొక్క భూమి.
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, ప్రస్తుతం స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు రూరల్ మండలం, అల్లీపురం మజర, నవలాకుల గార్డెన్స్ పంచాయతీ, M/s. శ్రీ సౌభాగ్యలక్ష్మి ప్యాడీ బాయిలింగ్ ఇండస్ట్రీస్ పేరున గల సర్వే నం. 228/2-1లోని ప్రస్తుత సబ్ డివిజన్‌లోని నవలాకుల గార్డెన్స్, మైపాడు రోడ్, 410 అంకణములు మరియు 36 చ.అ.ల ఫ్యాక్టరీ భూమితోపాటు కమర్షియల్ ప్లాట్ యావత్తు. సరిహద్దులు: **తూర్పు:** M/s. శ్రీ సౌభాగ్యలక్ష్మి రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్, **దక్షిణం:** కొంత విస్తీర్ణం శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి రైస్ మిల్ భూమి మరియు కొంత విస్తీర్ణం జి. కృష్ణయ్య నాయుడు మరియు ఇతరుల భూమి, **పశ్చిమం:** యనమల వెంకయ్య మరియు ఇతరులచే విక్రయించబడిన భూమి, **ఉత్తరం:** గుడి (టెంపుల్).

రిజర్వు ధర : రూ. 19,07,10,000/-; బయానా: రూ. 1,90,71,000/-; బిడ్ పెంపుదల: 1,00,000/-
అస్తి ఐడి నం. : SBIN77674704522
వేలం తేది : 31.01.2024 మరియు వేలం సమయం : మ. 1.00 గం.ల నుండి మ. 2.00 గం.ల వరకు
ముగిసేంతవరకు ప్రతి బిడ్ కోసం 10 నిమిషాల ఆటో పొడిగింపుతో

అస్తి నం.2 : టైటిల్ డీడ్ నం.1498/2010 తేది: 31-03-2010, 2015/2010 తేది: 22-04-2010, M/s. శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి రైస్ మిల్ యొక్క భూమి.
శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి రైస్ మిల్ పేరున కలిగి ఉండి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, ప్రస్తుతం స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు రూరల్ మండలం, అల్లీపురం మజర, నవలాకుల గార్డెన్స్ పంచాయతీ, నవలాకుల గార్డెన్స్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నెల్లూరు సిటీ, ఈ శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి రైస్ మిల్ స్థలంలో సర్వే నం.లు 228/1, 228/2 లోని ప్రస్తుత సబ్ డివిజన్‌లోని సర్వే నం. 228/2-1, 218/2, 223/2B లో 151 అంకణములు మరియు 13 చ.అ.లు లేదా 1209.444 చ.గ.ల లోని సైట్ అందులో 658 చ.అ.ల ఆర్‌సిసి బిల్డింగ్ మరియు 7106 చ.అ.ల ఎసిసి నిర్మాణం. సరిహద్దులు: **తూర్పు:** డొంక, **దక్షిణం:** మైపాడు రోడ్, **పశ్చిమం:** జి. కృష్ణయ్య నాయుడుకు చెందిన భూమి, **ఉత్తరం:** సౌభాగ్యలక్ష్మి రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్.

రిజర్వు ధర : రూ. 2,77,95,000/-; బయానా: రూ. 27,79,500/-; బిడ్ పెంపుదల: 50,000/-
అస్తి ఐడి నం. : SBIN77718571195
వేలం తేది : 31.01.2024 మరియు వేలం సమయం : మ. 1.00 గం.ల నుండి మ. 2.00 గం.ల వరకు
ముగిసేంతవరకు ప్రతి బిడ్ కోసం 10 నిమిషాల ఆటో పొడిగింపుతో

అస్తి నం.3 : టైటిల్ డీడ్ నం.1500/2010 తేది: 31-03-2010, డాక్యుమెంట్ ప్రకారం శ్రీ వడ్లమూడి గోపాల్ నాయుడు, శ్రీ వడ్లమూడి వెంకటేశ్వర రావు యొక్క భూమి.
శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి కృష్ణ సాయి రైస్ మిల్ పేరున కలిగి ఉండి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, ప్రస్తుతం స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు రూరల్ మండలం, అల్లీపురం మజర, నవలాకుల గార్డెన్స్ పంచాయతీ, ప్రస్తుతం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నెల్లూరు సిటీ, నవలాకుల తోటలు ఏరియా, సర్వే నం. 223/2D లో ఎ.0.51 సెంట్లు లేదా 2468.4 చ.గ.ల స్థలం సరిహద్దులు: **తూర్పు:** డొంక, **దక్షిణం:** సౌభాగ్యలక్ష్మి రైస్ మిల్, **పశ్చిమం:** అవుల వెంకయ్య భూమి మరియు ఇతరుల భూమి, **ఉత్తరం:** అవుల మీరయ్య భూమి.

రిజర్వు ధర : రూ. 2,75,40,000/-; బయానా: రూ. 27,54,000/-; బిడ్ పెంపుదల: 50,000/-
అస్తి ఐడి నం. : SBIN77729466360
వేలం తేది : 31.01.2024 మరియు వేలం సమయం : మ. 1.00 గం.ల నుండి మ. 2.00 గం.ల వరకు
ముగిసేంతవరకు ప్రతి బిడ్ కోసం 10 నిమిషాల ఆటో పొడిగింపుతో

అస్తి నం.4 : టైటిల్ డీడ్ నం.1501/2010 తేది: 31-03-2010, డాక్యుమెంట్ ప్రకారం శ్రీ వడ్లమూడి గోపాల్ నాయుడు, శ్రీ వడ్లమూడి వెంకటేశ్వర రావు యొక్క భూమి.
శ్రీ వి.గోపాల్ నాయుడు మరియు శ్రీ వి. వెంకటేశ్వర రావు పేరున కలిగి ఉండి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, ప్రస్తుతం స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు రూరల్ మండలం, అల్లీపురం మజర, నవలాకుల గార్డెన్స్ పంచాయతీ, ప్రస్తుతం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నెల్లూరు సిటీ, నవలాకుల గార్డెన్స్, సర్వే నం. 223/2, 228/2 అది సర్వే నం. 228/2-1గా సబ్ డివిజన్ చేయబడింది (మొత్తం ఎ.0.75 సెంట్లలో) 15 అంకణములు లేదా 100.335 చ.మీ.ల ఖాళీ భూమి, 648 చ.అ.ల ACC రూఫ్‌తో సహా. సరిహద్దులు: **తూర్పు:** అంబేద్కర్ నగర్ రోడ్, **దక్షిణం:** వరలక్ష్మి ఇల్లు, **పశ్చిమం:** సౌభాగ్యలక్ష్మి రైస్ మిల్ సైట్, **ఉత్తరం:** అంబేద్కర్ నగర్ రోడ్ కొంత విస్తీర్ణం మరియు కొంత విస్తీర్ణం వి. గోపాల్ నాయుడు మరియు ఇతరుల సైట్.

రిజర్వు ధర : రూ. 14,52,650/-; బయానా: రూ. 1,46,000/-; బిడ్ పెంపుదల: 10,000/-
అస్తి ఐడి నం. : SBIN77729501838
వేలం తేది : 31.01.2024 మరియు వేలం సమయం : మ. 1.00 గం.ల నుండి మ. 2.00 గం.ల వరకు
ముగిసేంతవరకు ప్రతి బిడ్ కోసం 10 నిమిషాల ఆటో పొడిగింపుతో

అస్తి నం.5 : టైటిల్ డీడ్ నం.3090/2015 తేది: 29-06-2015, శ్రీ వడ్లమూడి గోపాల్ నాయుడు మరియు వడ్లమూడి సురేఖ యొక్క భూమి.
గోపాల్ నాయుడు మరియు వడ్లమూడి సురేఖ పేరున కలిగి ఉండి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, ప్రస్తుతం స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు రూరల్ మండలం, అల్లీపురం మజర, నవలాకుల తోట గ్రామ పంచాయతీ, ప్రస్తుతం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, సర్వే నం. 167-2లో ఎ.1.08 సెంట్లు, సర్వే నం. 229-2లో ఎ.1.02 సెంట్లు, సర్వే నం. 230-A1 లో ఎ.2.34 సెంట్లు భూమి, మొత్తం ఎ. 4.44 సెంట్ల భూమి అందులో ఎ.1.78 సెంట్లు అందులో దక్షిణం వైపు ఎ.0.89 సెంట్లు లేదా 0.360 హెక్టార్ల భూమి. సరిహద్దులు: **తూర్పు:** పిడూరు శ్రీనివాసులు రెడ్డి భూమి, **దక్షిణం:** M/s. సౌభాగ్యలక్ష్మి రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్ యొక్క భూమి, **పశ్చిమం:** డొంక, **ఉత్తరం:** మిగిలిన భూమి. (గమనిక : ఆస్తిలో సుమారు ఎ.0.09 సెంట్ల విస్తీర్ణంలో టెంపుల్ నిర్మించినందున పైన తెలిపిన ఆస్తి విలువను ఎ. 0.80 సెంట్లుగా పరిగణించాము).

రిజర్వు ధర : రూ. 4,29,30,000/-; బయానా: రూ. 42,93,000/-; బిడ్ పెంపుదల: 50,000/-
అస్తి ఐడి నం. : SBIN77718571184
వేలం తేది : 31.01.2024 మరియు వేలం సమయం : మ. 2.00 గం.ల నుండి మ. 3.00 గం.ల వరకు
ముగిసేంతవరకు ప్రతి బిడ్ కోసం 10 నిమిషాల ఆటో పొడిగింపుతో

అస్తి నం.6 : (I) : టైటిల్ డీడ్ నం.: టైటిల్ డీడ్ నం.: 2285/2013 తేది: 22-05-2013,2286/2013, తేది: 22-05-2013, డాక్యుమెంట్ ప్రకారం వి.పూర్ణిమ యొక్క భూమి.
షెడ్యూల్-A: శ్రీ వడ్లమూడి పూర్ణిమ పేరున కలిగి ఉండి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉండి, నెల్లూరు బిట్-II ఏరియా, ప్రస్తుత నెల్లూరు సిటీలో C.A.S. No.132, నవాబ్‌పేట్, నాగేంద్రనగర్, మున్సిపల్ వార్డ్ నం.3, డోర్ నం.1206 దగ్గర అవిభాజ్య 3.50 అంకణములు లేదా 28 చ.గ.ల సైట్ అందులో ఉత్తరం వైపు 48 అంకణములు లేదా 384 చ.గ.ల స్థలం.సరిహద్దులు: **తూర్పు:** కొంత విస్తీర్ణం బచ్చల పద్మ ఇల్లు, కొంత విస్తీర్ణం వెంకయ్య ఇల్లు, కొంత విస్తీర్ణం బద్దిపూడి మాలకొండయ్య ఇల్లు, **దక్షిణం:** ఎస్.వెంకట కృష్ణయ్య స్థలం, **పశ్చిమం:** P.R. నగర్ హౌస్ కాంపౌండ్ వాల్, **ఉత్తరం:** రోడ్.
షెడ్యూల్-B: "S.L.V. హైట్స్" రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్‌లో 1070 చ.అ.ల (కామన్ ఏరియాతో సహా) విస్తీర్ణం గల గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నం. G-2. సరిహద్దులు: **తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** ఖాళీ, **పశ్చిమం:** ఖాళీ, **ఉత్తరం:** ఖాళీ.
(II) : టైటిల్ డీడ్ నం.: 2287/2013 తేది: 22-05-2013, 2288/2013, తేది: 22-05-2013, డాక్యుమెంట్ ప్రకారం వడ్లమూడి వెంకటేశ్వరరావు యొక్క భూమి.
షెడ్యూల్-A: శ్రీ వడ్లమూడి వెంకటేశ్వరరావు పేరున కలిగి ఉండి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉండి, నెల్లూరు బిట్-II ఏరియా, ప్రస్తుత నెల్లూరు సిటీలో C.A.S. No. 132, నవాబ్‌పేట్, నాగేంద్రనగర్, మున్సిపల్ వార్డ్ నం.3, డోర్ నం.1206 దగ్గర అవిభాజ్య 3.50 అంకణములు లేదా 28 చ.గ.ల సైట్ అందులో ఉత్తరం వైపు 48 అంకణములు లేదా 384 చ.గ.ల స్థలం. సరిహద్దులు : **తూర్పు :** కొంత విస్తీర్ణం బచ్చల పద్మ ఇల్లు, కొంత విస్తీర్ణం వెంకయ్య ఇల్లు, కొంత విస్తీర్ణం బద్దిపూడి మాలకొండయ్య ఇల్లు, **దక్షిణం:** ఎస్.వెంకట కృష్ణయ్య స్థలం, **పశ్చిమం:** P.R. నగర్ హౌస్ కాంపౌండ్ వాల్, **ఉత్తరం:** 30 అడుగుల రోడ్డు.
షెడ్యూల్-B : "S.L.V. హైట్స్" రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్‌లో 1070 చ.అ.ల (కామన్ ఏరియాతో సహా) విస్తీర్ణం గల గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నం. G-1. సరిహద్దులు: **తూర్పు:** కొంత విస్తీర్ణం కామన్ స్టెయిర్ కేస్, కొంత విస్తీర్ణం కామన్ కారిడార్, **దక్షిణం:** ఖాళీ, **పశ్చిమం:** ఖాళీ, **ఉత్తరం:** ఖాళీ.
గమనిక : S.L.V. హైట్స్‌లోని ఫ్లాట్ నం. G1 మరియు G2 కలిపి మేము ఇ-వేలం నిర్వహిస్తున్నాము.

రిజర్వు ధర : రూ. 64,60,000/-; బయానా: రూ. 6,46,000/-; బిడ్ పెంపుదల: 25,000/-
అస్తి ఐడి నం. : SBIN77729514167
వేలం తేది : 31.01.2024 మరియు వేలం సమయం : మ. 3.00 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు
ముగిసేంతవరకు ప్రతి బిడ్ కోసం 10 నిమిషాల ఆటో పొడిగింపుతో

గమనిక : అస్తి నం. 01 నుండి అస్తి నం. 06 కూడా, 1. మెసర్స్ శ్రీ సౌభాగ్యలక్ష్మి ప్యాడీ బాయిలింగ్ ఇండస్ట్రీస్, 2. మెసర్స్ శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి రైస్ మిల్ యొక్క సెక్యూర్ లయబిలిటీల నిమిత్తం తనఖా పెట్టబడినవి.

బిడ్ దరఖాస్తుల స్వీకరణకు ఆఖరి తేది : 30.01.2024న సా. 5.00 గం.ల వరకు
అస్తి తనిఖీ తేదీ మరియు సమయం:ముందస్తు అపాయింట్‌మెంట్‌తో 30.01.2024 వరకు ఏ రోజునైనా ఉ.11.00 గం.ల నుండి సా.4.00 గం.ల వరకు.

గమనిక: 1) గ్రామపంచాయతీ పన్నులు/ మున్సిపల్ పన్నులు/ అస్తి పన్నులు/ వాటర్ ట్యాక్సెస్/ విద్యుత్ బిల్లు/ ఏదైనా ఇతర చట్టబద్దమైన బకాయిలను గెలుపొందిన బిడ్డరు భరించాలి. 2) ఇ-వేలం తేదీ లోగా బకాయిలను పూర్తిగా తిరిగి చెల్లించనట్లయితే పైన తెలిపిన తేదీన అస్తి యొక్క ఇ-వేలం అమ్మకాన్ని నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత / గ్యారంటార్లకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది.

బయానా చెల్లింపు : కాగోరు బిడ్డర్లు ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనుట కోసం https://ibapi.in ఇండియన్ బ్యాంక్స్ ఆక్షన్ ప్రాపర్టీస్ ఇన్ఫర్మేషన్ (IBAPI) పోర్టల్ (https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp) వద్ద తమంతట తాము నమోదు కావలెను. బిడ్డర్ల రిజిస్ట్రేషన్‌కు కనీసం 3 పని రోజులు తీసుకుంటుంది కాబట్టి బిడ్డర్లు వేలం తేదీకి తగినంత ముందుగా నమోదు చేసుకోవలెను. కాగోరు బిడ్డరు తమ బ్యాంకు అకౌంట్ ద్వారా IBAPI పోర్టల్‌లోని IBAPI వ్యాలెట్‌కు బయానా డిపాజిట్‌ను దాఖలు చేయవలెను.

తనిఖీ మరియు ఏవైనా స్పష్టీకరణల కోసం కాగోరు బిడ్డర్లు అధీకృత అధికారి కం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ టి. వీరభద్రరావు, మొబైల్ నం. 8886851234, చీఫ్ మేనేజర్ శ్రీ ఎస్.ఆర్.పి. శ్రీనివాస్, మొబైల్ నం. 9949116911 లేదా బ్యాంక్ ఆమోదిత రిజల్యూషన్ ఏజెంట్: శ్రీ హరినాథ్ రెడ్డి, మొబైల్ నం. 9849189726ను సంప్రదించవచ్చును.

అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్: a) https://bank.sbi/ www.sbi.co.in, b) https://ibapi.in, https://www.mstcecommerce.com/ auctionhome/ibapi/index.jsp లో కూడా ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయవలెను.

తేది: 12.01.2024 | సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్ | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAMB-II, హైదరాబాద్

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

EDUCATION

DIRECT FINAL YEAR
■Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA.Regular/lateral entry.9381287629 [T-4832]

DISTANCE EDUCATION
■ పారామెడికల్ అల్, సిద్ధ, నేచురోపతి, యోగా పంచకర్మ యునాని ELe.Homeo ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్, ఫైర్ & సేఫ్టీ, హోటల్ మేనేజ్‌మెంట్, గోల్డ్ ఎప్రైజర్, ఫిషరీ, www.bssve.in అన్ని కోర్సులకు. ఫోన్: 99639 76632 [V- 2349]

HOME TUTIONS
■1to X ఇంటర్, EAMCET, JEE Mains IIT & NEET లకు మీ ఇంటివద్దే/మా వద్ద సీనియర్లచే 100% ర్యాంకు గ్యారంటీ శిక్షణ. శ్రీ చరణ్ IIT & NEET అకాడమీ. 99635 18004 [NA-23002]

TRAINING
■ఉచిత శిక్షణ కోర్సులు: టైలరింగ్, బ్యూటీషియన్, MS-ఆఫీస్, జావా, కంప్యూటర్ హార్డ్‌వేర్, క్లౌడ్ కంప్యూటరింగ్, వెబ్ డెవలపింగ్, టాలీ. సంప్ర: 89857 35722, 89855 31811, 81213 31514. [N-1238055]

REAL ESTATE
■నరుకూరు పరిసర ప్రాంతాలలో ఇండ్లు, ప్లాట్లు, ఇంటి స్థలాలు,పొలాలు కొనదలచిన, అమ్మదలచిన సంప్ర.శ్రీ రేణుక పుట్టాలమ్మ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ,అన్నం రామచంద్రయ్య.9440613669. [NA-11606]

■నెల్లూరు to గూడూరు NH-16 ఫేసింగ్ మనుబోలు ఆనంద విహార్ వెంచర్స్ వారి సంక్రాంతి ఆఫర్‌గా ప్లాట్స్ కొన్న వారికి గోల్డ్‌కాయిన్ ఉచితం, NUDA అప్రూవల్‌తో ఇల్లు కట్టుకునే వారికి 200 సిమెంట్ బస్తాలు ఉచితం. సంప్ర: 85230 59539 [N-781593]

■కావలి to తెట్టు NH-16 హైవే ఫేసింగ్ మరియు కావలి NH-16 హైవే తుమ్మలపెంట రోడ్ ఆనంద విహార్ వెంచర్స్ వారి సంక్రాంతి ఆఫర్‌గా ప్లాట్స్ కొన్న వారికి గోల్డ్‌కాయిన్ ఉచితం, ఇప్పటికిప్పుడు ఇల్లు కట్టుకొనుటకు అనువైన స్థలం. సంప్ర: 86399 75344, 89195 76488. [N-1189769]

FLAT FOR SALE
■3BHK East Facing Premium Flat for Sale @ Iscon City. 1570 Sft, 100% Vastu. Home Lone Eligible. Contact: 99892 57555. [NA-11617]

■Flats For Sale Aura Pride New Construction at Lecturers Colony Magunta layout North 2BHK 1347Sft and 3BHK 1672 Sft. Further Details Contact 98855 00474, 99800 05305. [N-785376]

■ RTC దగ్గర, అరవింద నగర్, స్ప్రింగ్ నెస్ట్ అపార్ట్‌మెంట్‌లో 1650 చ॥గ॥ల, కేవలం రెండు 3BHK ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. ఫోన్: 90250 85283, 96770 10777. [V-2330]

■నెల్లూరు RTO ఆఫీస్, బి.వి.నగర్ దగ్గర 2BHK (Fully Interior) 1050Sft, తూర్పు ఫేసింగ్ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. లిఫ్ట్, పార్కింగ్ సౌకర్యం కలదు. సంప్రదించండి : 98863 14175. [NA-6187]

■నెల్లూరు వేదాయపాళెం కామాక్షమ్మగుడి దగ్గర Lucky Enclave నందు 1600 Sft 3BHK, 1500 Sft 2BHK అపార్టుమెంట్స్ అమ్మబడును. సంప్రదించండి : 98664 99009, 94408 23664. [NA-23045]

ప్రకటన గోరంత
స్పందన కొండంత

అన్నమూరు టోల్ వద్ద ప్లాట్లు అమ్మకమునకు కలవు
అతి తక్కువ రేటు
1 అంకణం 25000/-
కొన్ని ప్లాట్లు మాత్రమే కలవు.
మురళీరెడ్డి ప్రాపర్టీస్
89776 66665, 90525 48944

■Flat For Sale : అన్నమయ్య సర్కిల్ నుండి కొండాయపాళెం వెళ్లే రూటులో గంగోత్రి నగర్‌లో వరుణ్ రెసిడెన్సీ నందు 2BHK (1050 Sft) & 3BHK (1800Sft) ready to occupy. వివరములకు సంప్రదించండి: 63014 30789, 99663 77867. [NA-22989]

■నెల్లూరు బి.వి.నగర్ సంఘమిత్ర స్కూల్ ఎదురుగా ఆధునిక వసతులతో NUDA నిబంధనలను అనుసరించి APRERA నందు నమోదు చేయబడి త్వరలో నిర్మాణము పూర్తి కాబడుతున్న Sanghamitra Homes అపార్ట్‌మెంట్ నందు 2BHK ఫ్లాట్లు అమ్మబడును. వివరములకు సంప్రదించండి. 99593 90066, 92472 56585, 94933 09777. [NA-11618]

■నెల్లూరు పొదలకూరు రోడ్డు నిప్పో సెంటర్ లోని సాయిబాబా గుడి ఎదురు స్ట్రీట్‌లో Pride Constructions వారు నిర్మిస్తున్న Pride Avenue అపార్ట్‌మెంటు Ready for Occupation 3 BHK, 2 BHK Flats Salesకు కలవు. వివరాలకు సంప్రదించండి. సెల్: 94402 76429, 93982 29337. [NA-23047]

FOR SALE
■Newly Constructed Apartment Iskon city Nellore Sale, Ready to Occupy. Loan Facility. Owner Ph: 8142961601 [WB-44757]

HOUSE FOR SALE
■మైపాడు గేట్ సెంటర్ దగ్గరలో 3 BHK విల్లా with లిఫ్ట్, మినీ గేటెడ్‌లో అమ్మబడును. రేటు : 1.09Cr. సంప్రదించండి. సెల్:83093 04379. [NA-23039]

■ కావలి గుర్రంవారివీధిలోని 10 అంకణముల మిద్దెఇల్లు అమ్మబడును. వస్త్ర వ్యాపారులకు అనుకూలమైనది. కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెం : 80083 59432 [V-2348]

■నెల్లూరు బాలాజీనగర్ ఆంధ్రాబ్యాంకు దగ్గర క్రింద 2 ఇండ్లు, పైన 1ఇల్లు గల తూర్పు ఫేసింగ్ బిల్డింగ్‌లో 15 అం॥లు గల ఒక క్రింది ఇల్లు 37 లక్షల 50 వేలకు అమ్మబడును. 99499 43326. [NA-417]

■నెల్లూరు ABM స్కూలు కాంపౌండ్‌లో క్లియర్ టైటిల్ గల 1) 25 అం॥ స్థలంలో 17అం॥ కట్టుబడి గల ఇల్లు మరియు 2) 20 అం॥ ఖాళీ స్థలం కూడా అమ్మకానికి కలవు. సంప్ర: 96183 35995. [NA-2589]

■నిప్పో ICICI బ్యాంక్ వెనుక మెయిన్ రోడ్డుకు 2వ ఉత్తర దిశ 33 1/3 అం॥ వ్యాపార, నివాస యోగ్యమైన 100% చట్టబద్దమైన 40x60Sft స్థలం లో ఇల్లు అమ్మబడును. వివరములకు సంప్రదించండి: 94906 69089. [NA-23027]

LAND FOR SALE
■ ఊటీలో అగ్రికల్చర్ ల్యాండ్స్ కొనండి మరియు ప్రతి సంవత్సరం ఎకరానికి 10 లక్షలు, టాక్స్ లేని లీజు ఆదాయం పొందండి. www.ootylands.com ఫోన్: 9944131155 [HA-14062]

■ధనలక్ష్మీపురం కాకుపల్లి సెంటర్ నుండి 2 km దూరంలో 25 సెంట్లు భూమి అమ్మబడును. (With Farm House) వివరాలకు సంప్రదించండి. : 70362 31356. [NA-23040]

SALE / RENT
■నెల్లూరు నగర నడిబొడ్డున, VRC దగ్గర, 16 వేల చ॥అ॥ల G+3 ఫ్లోర్ల కమర్షియల్ బిల్డింగ్ విశాలమైన కార్ పార్కింగ్‌తో సేల్/రెంట్‌కి కలదు. సంప్రదించండి: 9849998265, 94402 02862. [NA-10590]

పొలం కావలెను
ముత్తుకూరు, కోదూరు, మైపాడు పరిసర ప్రాంతాలలో రోడ్డు సౌకర్యము కలిగిన మెట్ట లేక మాగాణి పొలం 2 నుండి 3 ఎకరములు కావలెను. ఎకరము 20 నుండి 40 లక్షల లోపు
వివరములకు సంప్రదించండి
63028 70664

PLOT FOR SALE
■కాకుపల్లి నుడా అప్రూవ్డ్ లేఅవుట్ అంకణం కేవలం 80,000 ఇరగాళమ్మగుడి రోడ్డుకి ఫుల్ డెవలప్‌మెంట్ లేఅవుట్ అంకణం 1,15,000/- మాత్రమే. సంప్ర: 9010522917. [NA-11612]

■NUDA అప్రూవ్డ్ ప్లాట్స్ 10లక్షలు నుంచి 12లక్షలు వరకు ప్లాట్స్ కలవు. వివరములకు సంప్రదించండి: 99630 01803. [N-1238170]

■నెల్లూరు, నార్త్ రాజుపాళెం హైవేకి అతి దగ్గరలో గోడాములకు అనువైన బేస్మెంట్ వేసిన 67 అంకణాల తూర్పు ఫేస్ కమర్షియల్ సైట్ అమ్మబడును. సంప్ర: 98491 34178. [NA-10594]

■నెల్లూరు, ధనలక్ష్మీపురం దగ్గర (వావిలేటి పాడు దగ్గర) 26 అంకణముల ఖాళీ స్థలము (DTCPప్లాటు) అమ్మబడును. సంప్రదించండి: 98499 98265, 94402 02862. [NA-10591]

■మాగుంట లే అవుట్ వరమహాలక్ష్మి ఏరియాలలో 10,15,25,50,100 అం॥ల ప్లాట్లు ఇస్కాన్ సిటీ,అయ్యప్పగుడి,బి.వి.నగర్,కొండాయపాళెం, బుజబుజనెల్లూరు, ట్రంకు రోడ్డు, ఆర్.టి.సి ఏరియాలలో కమర్షియల్,సెమికమర్షియల్ ప్లాట్లు కొన, అమ్మదలచిన వారు సంప్ర: 93471 13459. [NA-10413]

■మా దగ్గర కొన్ని ప్లాట్లు కేవలం 4సం॥లలో డబుల్ రేటుకు అమ్మించబడును. నారాయణరెడ్డి పేటలో NUDAప్లాట్ అం॥ 1.20వేలు, ధనలక్ష్మి పురంలో DTCP ప్లాట్ అం॥ 95వేలు, నరుకూరులో DTCPప్లాట్ అం॥70వేలు, నరసింహకొండలో ప్లాట్ అం॥40-60వేలు.6281411178,9121452347. [NA-6188]

SHOP FOR SALE
■Shop for Sale in A.C Centre, RR Street, Trunk Road, Nellore. 11.3x32 Feet (5 Ankanams)For Show Rooms with interior. Contact 99666 06133, 93999 59937. [NA-6136]

■నెల్లూరు AC సెంటర్‌లో అనంవారివీధి నందు 2వ ఫ్లోర్‌లో 700Sft కలిగిన షాపులు అమ్మబడును. సంప్రదించండి: 93464 68298. [NA-23052]

TO-LET
■మిని బైపాస్ GPR కళ్యాణమండపం ప్రక్కన కమర్షియల్ షోరూము బాడుగకు ఇవ్వబడును. వివరములకు సంప్రదించండి: 90105 59955. [NA-6161]

■నెల్లూరు, బురాన్‌పూర్ దగ్గర ప్రహరీ గోడ కట్టిన 100x60 గోడవును బాడుగకు ఇవ్వబడును. వివరములకు సంప్రదించండి: 90105 59955. [NA-6160]

■దర్గామిట్ట MG మాల్ ప్రక్కన 1200Sft కలిగిన బిల్డింగ్ మొత్తంగా కాని/విడివిడిగా కాని ఆఫీసులకు, గోడౌన్స్‌లకు అద్దెకు ఇవ్వబడును. Well Furnished Rooms. సంప్ర:81065 84618. [NA-23051]

■నెల్లూరు, పొగతోటలో రవికుమార్ చిన్న పిల్లల హాస్పిటల్ ప్రక్కన, 7200Sft గల G+4 కొత్త బిల్డింగ్ హాస్పిటల్‌కు అద్దెకు కలదు. వివరములకు సంప్రదించండి: 98496 69001. [NA-6165]

■నెల్లూరు హరనాథపురం 5వ లైను,డొంక రోడ్డుకు 1800Sft గ్రౌండ్ ఫ్లోర్ House కాని ఏజెన్సీలకు కాని స్టాకిస్టులకు బాడుగకు ఇవ్వబడును. Rent: 22,000/-. సంప్ర: 93471 53172. [N-1231243]

■నెల్లూరు, మాగుంట లే అవుట్ నార్త్, 4వ వీధి, వేదవ్యాస స్కూలు దగ్గర, క్రిష్ క్లినిక్ ప్రక్క ఇల్లు,Ground Floor, 2BHK, 1600 Sft, 3బాత్ రూమ్స్, పార్కింగ్, ఫుల్ వుడ్ వర్క్, ఇంటీరియర్, మార్బుల్ ఫ్లోరింగ్. డాక్టర్స్, ఎంప్లాయిస్‌కు మాత్రమే. సంప్ర: 98494 09239. [N-1263795]

■డా॥N.శ్రీనివాసులు రెడ్డి, ఇందిరామనార్ అపార్ట్‌మెంట్, 3వ ఫ్లోర్, 3BHK ఫ్లాట్ (2400 sqft), ఇండేన్ గ్యాస్ లైన్, opp: కస్తూరి దేవి విద్యాలయం, నెల్లూరు. డాక్టర్స్ మరియు ఎంప్లాయిస్‌కు మాత్రమే అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 9391024035. [L-822284]

SERVICES
■బుజ్జీస్ బ్యూటీపార్లర్, Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి.: 2347011. [NA-5289]

BUSINESS OFFER
■18-28 సం॥ల యువతి యువకులకు,RS 49 K స్వల్ప పెట్టుబడిలోకల్‌ఫ్రాంచైజీతో పర్మినెంట్‌బిజినెస్ ఆదాయం. మల్టీ సర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్@15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603 [HA-2583]

FOOD
■మిల్లెట్ దోశ పిండి, మిల్లెట్ ఇడ్లీపిండి, కుష్బూ ఇడ్లీపిండి,కారంపొడులు,వెజ్/నాన్‌వెజ్ పికిల్స్ అమ్మబడును. All Home made Products. శ్రీవెంకటసాయి ఫ్లోర్‌షాపి, ఆదిత్య డిగ్రీ కాలేజి ప్రక్కన, చిల్డ్రన్స్ పార్క్ రోడ్, నెల్లూరు. [N-785375]

TOURS & TRAVELS
■4 జ్యోతిర్లింగాలు, 3 ద్వారకలు, అహ్మదాబాద్, భావనగర్. 5-5-24తేది, 14రోజులు. టికెట్ 1కి 22500. (రైలు, ఏసీ బస్సు, రూం, భోజనం).కె.వాసు,నెల్లూరు. 94913 40504. [NA-23004]

■చార్‌ధామ్ రైలు యాత్ర 12.6.24 తేది. 16 రోజులు. టికెట్:32000/-. రామేశ్వరం బస్సు యాత్ర. 6.2.24 తేది. 5రోజులు. టికెట్: 8000/-. కె.వాసు, నెల్లూరు. 94913 40504. [NA-23044]

TAILORING
■నెల్లూరుజిల్లా వెలమ సంఘ కార్యాలయ భవనములో మహిళలకు సంపూర్ణముగా ఉచితముగా కుట్టుశిక్షణ ఇవ్వబడును. ఉత్సాహం వున్నవారు దరఖాస్తులు పంపవలెను. చిరునామా పెద్ద ఆసుపత్రికు ఎదురుగా ఉన్న హీరోహోండా షోరూమ్‌కు ఎడమ ప్రక్క వీధి.Ph: 6302451781. [NA-2396]

WANTED
■Wanted Hindi and EVS teachers to work in a Primary School in Nellore city. Contact : 9963826419. [NA-6189]

■Pharmacy job openings in jana aushadhi kendras. Freshers / Senior Pharmacist, Medical Staff. Contact 9642290359. [NA-6183]

■ఐ వరల్డ్ (సెల్‌ఫోన్‌షాపు) సేల్స్ గర్ల్స్ : 10000+6000. పార్ట్ టైం: 6000+3000. రిపేర్ బాయ్స్: 9000+10000. సిమ్ కార్డ్ సేల్స్ : 4500+9000. వాట్సాప్: 93466 77777. సెల్:9399900099. [N-1238174]

■నెల్లూరు టౌన్‌లోని VR College ఎదురుగా, IDBI బ్యాంకు మిద్దెమీద. ఆడిటర్ ఆఫీసులో పని చేయుటకు B.Com Degree కలిగిన (Gent)అకౌంటెంట్ కావలెను. 94900 87873. [NA-4031]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. 91777 36926 [G-8445]

■MGB Play Zone, MGB Mall నందు పని చేయుటకు యువతి / యువకులు కావలెను. వివరములకు సంప్రదించండి: 83282 56030. [N-755350]

STAR CATEGORY HOTEL FOR SALE
G+2 19000 Sft.
25 Executive,
2 Suite Rooms, Rest 90,
Banquet 120 Seating.
NH Facing
Opp.Sri City Sez, TADA.
CONTACT
8247829121
9440640356

■నెల్లూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. (M/F) Any Qualification. Further Details Contact : 86392 61472. [NA-10409]

■మాదరస్ ENTహాస్పిటల్,రామచంద్రారెడ్డి హాస్పిటల్ ఎదురుగా,నెల్లూరు నందు పని చేయుటకు రిసెప్షనిస్ట్‌లు ఆపరేషన్ థియేటర్ (OT)నర్సులు కావలెను. ఆకర్షణీయ జీతం. సంప్ర: 99633 10024. [NA-414]

■సేల్స్‌గర్ల్స్, సేల్స్‌మెన్స్, హెల్పర్ బాయ్స్ బిల్లింగ్ సెక్షన్‌కు లేడీస్, వాచ్‌మెన్స్, రెడిమేడ్ షాపుకు కావలెను. వివరములకు సంప్రదించండి: 99663 89805, 90006 69510. [NA-22965]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా యాడ్స్ పంపిస్తూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 7702518530, 8019341329. [M-1167593]

■ సెక్యూరిటీ గార్డ్స్ జీతం 12,500,ASO, SO సూపర్‌వైజర్ జీతం: 14,500, రూం+భోజనం ఫ్రీ, కోదూరు, నెల్లూరు, తిరుపతి నందు కావలెను. ✆ 8074444019, 9989139239. [T-1252025]

■HERO స్పేర్స్ డిస్ట్రిబ్యూటర్స్ కంపెనీలో పనిచేయుటకు అకౌంటెంట్, డ్రైవర్లు, హెల్పర్లు కావలెను. సంప్ర॥ ఇనమడుగు సెంటర్, నెల్లూరు. ✆ 91000 66735. [O-192044]

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (tower-ac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, దోస్త్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1255218]

■ నెల్లూరు టౌన్ పరిధిలో ప్రముఖ సెక్యూరిటీ ఏజెన్సీకి ఫీల్డ్ అనుభవం కలిగివున్న ఫీల్డ్ ఆఫీసర్స్ (M/F) కావలెను. వయస్సు: 50 సం.లోపు, 10th/ ఇంటర్/డిగ్రీ, జీతం: 20,000/-. ✆ 76808 48899. [T-4835]

■ రామకృష్ణ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్లలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. ✆ 6301053500, 92814 52828 [B-1255426]

■ప్రముఖ MNC కంపెనీ నందు పని చేయుటకు M/F కావలెను. 10th/ Degree / B.Tech. Age 30Y & above preferd for working women's / హౌస్‌వైఫ్, రిటైర్డ్ ఎంప్లాయిస్, ప్రైవేట్ టీచర్స్, బిజినెస్ పర్సన్స్ కావలెను. సంప్రదించండి: 63046 88422. [N-1238060]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిం దిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకోనబడును.
ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.

క్లుప్తంగా

ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు


బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే, ఎన్జీ రంగా వర్సిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగను అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జరుపుకోవాలన్నారు. ప్రతి ఇంటా భోగభోగ్యాలు కలగాలని, పాడి పంటలు, అభివృద్ధి, సంక్షేమ ఫలాలు, ఆయురారోగ్యాలకు అందరూ వర్ధిల్లాని ఆకాంక్షించారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను అందరూ ఆనందంగా చేసుకోవాలన్నారు. అలాగే పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. రైతుల ఇంట సిరులు పండాలని ఆకాంక్షించారు.

సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

కందుకూరు: తెలుగువారి అతి పెద్ద పండుగ సంక్రాంతి పురస్కరించుకుని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి పండగను ఆనందంగా జరుపుకోవాలని, ఉత్సవాలను కన్నులపండుగగా జరుపుకోవాలని సూచించారు.

ఎమ్మెల్సీ తూమాటి..

ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. భోగ భాగ్యాలనిచ్చే భోగి పండగను, సరదాలు తెచ్చే సంక్రాంత్రిని, కమ్మని కనుమ పండగను బంధుమిత్రులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలంటూ ఆకాంక్షించారు.

కారు బోల్తా.. ఏఓకు గాయాలు

ఉలవపాడు: మంచు కారణంగా కారు అదుపుతప్పి బోల్తా పడటంతో కారులో ప్రయాణిస్తున్న లింగసముద్రం ఎంపీడీఓ కార్యాలయ ఏఓకు గాయాలయ్యాయి. జాతీయరహదారిపై ఉలవపాడు ఉత్తరబైపాస్ సమీపంలో శనివారం ఈ ప్రమాదం జరిగింది. ఏఓ కట్టా శ్రీనివాసులు తన కుటుంబ సభ్యులతో కలిసి కందుకూరు నుంచి నెల్లూరు వెళుతుండగా ఉలవపాడు వద్దకు వచ్చేసరికి కారు ప్రమాదానికి గురయింది. ముందు కూర్చుని ఉన్న శ్రీనివాసులుకు గాయాలు కావడంతో 108 సిబ్బంది ఉలవపాడు సీహెచ్‌సీ వైద్యశాలకు తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యచికిత్స కోసం ఒంగోలులోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


ప్రమాదానికి గురైన కారు

సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం

- టీడీపీ నేతల బూటకపు మాటలు నమ్మొద్దు
- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్


గ్రామసచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుర్రా, పక్కన నేతలు

పామూరు: సచివాలయ వ్యవస్థ ద్వారా జాతిపిత మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కలలుగన్న గ్రామ స్వరాజ్యం తెచ్చిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. మండలంలోని బొట్లగూడూరులో రూ..40 లక్షల నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని శనివారం సాయంత్రం ఎమ్మెల్యే బుర్రా స్థానిక నాయకులతో నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయం, వలంటీర్ల వ్యవస్థ ద్వారా 32 రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేడు లబ్ధిదారుల ఇంటివద్దకే అందుతున్నాయన్నారు. పార్టీ, కులం, మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ రూ.2.50 లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే జమచేసి పేదలకు భరోసా ఇచ్చిన ఏకైక సీఎం జగన్ అన్నారు. రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతన్నలకు రాయితీపై విత్తనాలు, ఎరువులు ఇవ్వడంతో పాటు రైతులు పండించిన పంటలను గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేసి రైతులకు ఆర్థిక దన్నుగా నిలిచి సీఎం రైతుపక్షపాతిగా నిలిచారన్నారు.

టీడీపీ నేతల బూటకపు మాటలు నమ్మొద్దు

ఎన్నికల వేళ టీడీపీ నాయకుల బూటకపు మాటలను నమ్మవద్దని ఎమ్మెల్యే బుర్రా అన్నారు. 14 సంవత్సరాలు సీఎంగా ఉండి పేదలను పట్టించుకోని చంద్రబాబు నేడు మొసలి కన్నీరు కార్చుతున్నారన్నారు. నాడు ప్రజాసంకల్ప పాదయాత్రలో అవ్వాతాతలకు జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీమేరకు పెన్షన్‌ను రూ.3 వేలకు పెంచడంతో పాటు హామీలను 95 శాతం అమలుచేసి మాటతప్పని నేతగా నిలిచారని కొనియాడారు. జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్‌బాషా, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు, కోఆప్షన్ నాయబ్ రసూల్, గోళ్ల వెంకటేశ్వర్లు, కోటపాటి శ్రీను, కే.రవికిరణ్ శర్మ, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, యర్రసింగు రమేష్, వై.పుల్లయ్య, కే.నారాయణ, కేశనపల్లి బెన్ని, పి.నరేంద్ర, శివన్నారాయణ పలువురు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి


లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు అందజేస్తున్న అధికారులు, నాయకులు

పీసీపల్లి: కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని చింతగుంపల్లి, లక్ష్మక్కపల్లి గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీఓ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల్లో అర్హత కలిగి ఉండి లబ్ధిపొందని వారికి అందిస్తామన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్‌లు అందజేశారు. ఈఓఆర్‌డీ మల్లేశ్వరి, ఎంపీటీసీ కొండారెడ్డి, వెంగల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మర్రిపూడిలో సామాజిక తనిఖీ


ఉపాధి హామీ పథకం ప్రజావేదికలో పాల్గొన్న అధికారులు

మర్రిపూడి: స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో శనివారం ఉదయం ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి 2022–23 ఆర్థిక సంవత్సరానికి సామాజిక తనిఖీలో భాగంగా ప్రజావేదిక నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డ్వామా పీడీ శీనారెడ్డి మాట్లాడుతూ మండలంలో 635 పనులకు సంబంధించి రూ.10.66 కోట్ల పనులు జరిగాయని తెలిపారు. వీటిలో రూ.10.61 కోట్లకు వేతనాలు చెల్లించామని, రూ.4.65 లక్షలకు మెటీరియల్ చెల్లింపులు జరిపామని వివరించారు. కార్యక్రమంలో ఏపీడీ వెంకటస్వామి, ఎంపీడీవో ఎస్ సుదీప, ఎస్ఆర్పీ కె సుబ్బారావు, ఏపీవో రాంబాబు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా క్రికెట్ విజేత పొన్నలూరు


పొన్నలూరు జట్టును అభినందిస్తున్న జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు

పొన్నలూరు: ఆడుదాం ఆంధ్రా క్రికెట్ పోటీలో పొన్నలూరు జట్టు విజేతగా నిలిచింది. పోటీలో మొత్తం 15 సచివాలయాల పరిధిలోని జట్లు పాల్గొనగా శనివారం ఫైనల్ మ్యాచ్‌లో పొన్నలూరు, ముప్పాళ్లపై విజయం సాధించింది. విజేతలను జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండబత్తిన మాధవరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి అభినందించారు. మండల స్థాయి జట్టు ఈ నెల 23న కొండపిలో జరుగు నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొంటారని ఎంపీడీవో కల్పన తెలిపారు.

పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి

- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సురేష్


ఏపీయూడబ్ల్యూజే డైరీ ఆవిష్కరిస్తున్న మంత్రి సురేష్

సింగరాయకొండ: పాత్రికేయులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని.. అదే తన నైజమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. స్థానిక గంజి కళ్యాణ మండపంలో శనివారం సాయంత్రం ఏపీయూడబ్ల్యూజే కొండపి ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ పాత్రికేయులపై దాడులను సమర్థించనన్నారు. ఈ సందర్భంగా డైరీని ఆవిష్కరించి అందరికి అందజేశారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్నా, సీఐ దాచేపల్లి రంగనాథ్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా, నియోజకవర్గ, జర్నలిస్టులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ స్ఫూర్తి మనకు ఆదర్శం


వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి.. డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే, ఎన్జీ రంగా వర్సిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ పిలుపు నిచ్చారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో శనివారం సామాజిక న్యాయ సంకల్ప సమావేశం నిర్వహిచంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అంబేడ్కర్ ఆశయాలకనుణంగా పరిపాలన సాగిస్తున్నట్లు చెప్పారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే సామాజిక న్యాయం జరుగుతుందని వివరించారు. మహనీయుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహం, స్మృతి వనాన్ని రూ.400 కోట్లతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడలోని స్వరాజ్ మైదానాంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈనెల 19న విజయవాడలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు చెప్పారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గంలోని అన్ని సచివాలయాల నుంచి అన్ని సామాజిక వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలకు తూట్లు పొడిచారని గుర్తు చేశారు. చంద్రబాబు పాలనలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయకుండా దళిత వర్గాలను చంద్రబాబు మోసం చేశాడని తీవ్రంగా దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ వర్గాలకు సామాజిక న్యాయం జరిగిందన్నారు. 19న అంబేడ్కర్ స్మృతి వనాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జాతికి అంకితం చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సీహెచ్ సాల్మన్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, పార్టీ పట్టణ అధ్యక్షుడు, మండల అధ్యక్షులు రంగనాయకులరెడ్డి, సంగు సుబ్బారెడ్డి, వైస్ చైర్మన్ మాణిక్యరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని సుజాతరెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, ఎస్‌కే జిలాని, కోఆప్షన్ సభ్యుడు జి.అబ్రహం లింకన్, కౌన్సిలర్లు రామనబోయిన శ్రీను, దాసరి మురళీ, సయ్యద్‌రిజ్వాన ఖాలక్, పి అరుణోదర్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కాసుల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

సురేష్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందాం


కేక్ కట్ చేస్తున్న పాస్టర్లు

జరుగుమల్లి: రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ని అత్యధిక మెజారిటీ తో గెలిపించుకుందామని పాస్టర్లు ఏకగ్రీవ తీర్మానం చేశారు. శనివారం జరుగుమల్లి కవనెంట్ చర్చిలో పాస్టర్ల కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సురేష్‌కి తమ సంపూర్ణ మద్దతు తెలుపుతామని వారు ప్రకటించారు. సమావేశంలో పాస్టర్లు అందరూ ఐక్యంగా, కలిసి పని చేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పాస్టర్లు ఇండ్లా కోటేశ్వరరావు, ఎం. అశోక్ తెలిపారు. సమావేశంలో 150 మంది పాస్టర్లు పాల్గొన్నారు.

15 మద్యం బాటిళ్లు స్వాధీనం

టంగుటూరు: బెంగళూరు నుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను స్థానిక టోల్ ప్లాజా వద్ద శనివారం వేకువజామున పోలీసులు స్వాధీనం చేస్తున్నారు. సీఐ దాచేపల్లి రంగనాథ్ ఆధ్వర్యంలో టంగుటూరు ఎస్సై ఖాదర్‌బాషా సిబ్బందితో కలిసి టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలు చేస్తున్నారు. ఉదయం 5 గంటల సమయంలో బెంగళూరు నుంచి విజయవాడకు వెళ్తున్న కనకదుర్గ ట్రావెల్స్ బస్సును తనిఖీ చేయగా అందులో పాదిలి బాలాజీ నగర్‌కు చెందిన మట్టే రాఘవయ్య వద్ద 15 ఫుల్ మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్సై తెలిపారు.

యువత క్రీడల్లో రాణించాలి


లింగసముద్రం: మండల స్థాయిలో గెలిచిన కబడ్డీ జట్టు

లింగసముద్రం: యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకుని క్రీడల్లో రాణించాలని ఎంపీడీఓ శేషుబాబు అన్నారు. శనివారం స్థానిక కేఆర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న క్రికెట్, కబడ్డీ ఆటలను పరిశీలించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఎంపీడీఓ మాట్లాడుతూ క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. గ్రామీణ క్రీడాకారులు తమ సత్తా చాటేందుకు ఆడుదాం ఆంధ్ర వేదికగా ఉపయోగపడుతుందన్నారు. తమ ప్రతిభను ఈ క్రీడల ద్వారా నిరూపించుకోవచ్చన్నారు. మండల స్థాయిలో జరుగుతున్న క్రీడా పోటీల్లో క్రికెట్, కబడ్డీ ఆటలు ముగిశాయని, పండగ తరువాత వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్ ఆటలు ప్రారంభమవుతాయని చెప్పారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


కార్యక్రమంలో 2003 టెన్త్ విద్యార్థులు, ఉపాధ్యాయులు

చీమకుర్తి: సంతనూతలపాడు జిల్లాపరిషత్ హైస్కూలులో 2003 సంవత్సరానికి చెందిన పదో తరగతి విద్యార్థుల పూర్వ సమ్మేళనం శనివారం జరిగింది. ఆ నాటి హెచ్‌ఎం, ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. వారి వద్ద విద్యనభ్యసించిన నాటి గుర్తులను, మధుర స్మృతులను తలచుకొని ఒకరికొకరు అభిమానాన్ని చాటుకున్నారు. ఉపాధ్యాయులను సత్కరించారు. పూర్వ చక్రవర్తి, అంకారావు, వాసు తదితరులు పర్యవేక్షించారు.

భవనం నుంచి జారిపడి విద్యార్థి మృతి

దర్శి: ఆడుకుంటున్న బాలుడు నాలుగు అంతస్తుల భవనం నుంచి జారిపడి మృతి చెందిన సంఘటన హైదరాబాదులోని నాగోల్‌లో శనివారం చోటుచేసుకుంది. బండివెలిగండ్ల గ్రామానికి చెందిన కొంకాల వెంకటేశ్వర్లు కుమారుడు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. బండివెలిగండ్లకు చెందిన కొంకాల వెంకటేశ్వర్లు, మల్లేశ్వరి దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడున్నారు. వీరు బతుకు దెరువు కోసం బెల్దారీ పనులు చేసేందుకు హైదరాబాదు వలస వెళ్లారు. వీరి కుమారుడు శివ (14) శనివారం మధ్యాహ్నం సమయంలో గాలిపటం ఎగరవేయటానికి నాలుగు అంతస్తుల భవనం ఎక్కి ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు కిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు.

మెడికల్ హబ్‌గా కందుకూరు

కందుకూరు:

కందుకూరు పట్టణంలో అత్యాధునిక వైద్యం అందుబాటులోకి వచ్చింది. గతంలో మెరుగైన వైద్యం కోసం పక్క జిల్లాలకు వెళ్లాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు పట్టణంలో అనేక స్పెషాలిటీ వైద్యశాలలు వెలిశాయి. పట్టణంలోని ప్రణవి చిల్డ్రన్ అండ్ ఐ హాస్పిటల్‌లో అత్యాధునిక వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని, 24గంటలు వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని హాస్పటల్ డాక్టర్‌లు తెలిపారు. ప్రధానంగా చిన్న పిల్లల విభాగంలో మెదడువాపు, ఫిట్స్, ఊపిరితిత్తుల్లో నెమ్ము, చీము, ఆస్తమా, డెంగీ, మలేరియా, విషజ్వరాలు, మూత్రపిండాల ఇన్‌ఫెక్షన్ వంటి తదితర వ్యాధులకు అత్యాధునిక పద్ధతిలో వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కంటి విభాగంలో కంటిలో ఏర్పడే శుక్లాలను ఆధునిక పద్ధతిలో కుట్లు లేకుండా ఆపరేషన్, కనుగుడ్ల మీద ఏర్పడే పొరలు, కంటి కొలికిలో ఏర్పడే కణితలు తొలగించడం వంటి సేవలు అందుబాటులో ఉన్నాయి. చిన్న పిల్లల విభాగంలో రోజులో 24గంటల పాటు డాక్టర్ సేవలు అందుబాటులో ఉన్నాయి. కోటారెడ్డినగర్‌లోని సంకల్ప హాస్పిటల్‌లో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్నామని డాక్టర్‌లు బొడ్డు సురేష్, డాక్టర్ శర్మిష్ఠారెడ్డి తెలిపారు. ఆర్థోపెడిక్ విభాగంలో అత్యంత అనుభవం కలిగిన సురేష్ ఆధ్వర్యంలో ఎముకలు, కీళ్లకు సంబంధించి అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నారు. గైనకాలజీ విభాగంలో శర్మిష్ఠారెడ్డి అత్యంత అధునాతనమైన వైద్య సేవలను నిరంతరం అందిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు. పట్టణంలో దంత సంబంధ సమస్యలకు అధునాతన పద్ధతుల్లో చికిత్స అందిస్తున్నట్లు పామూరు రోడ్డులోని బాబు దంత వైద్యశాల డాక్టర్ షేక్ జావెద్ తెలిపారు. హాస్పిటల్‌లో అధునాతన డెంటల్ స్కానింగ్ సదుపాయం అందుబాటులో ఉందని వివరించారు. అదే విధంగా సింగరాయకొండలోని డాక్టర్ శివరామిరెడ్డి హాస్పిటల్ గత 50 ఏళ్లుగా ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తోంది. డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి 1993 నుంచి హాస్పిటల్‌లో జనరల్ ఫిజీషియన్‌గా సేవలందిస్తున్నారు. షుగర్, బీపీ, గుండె, ఊపిరితిత్తులు, లివరు, మూత్రపిండాలు, పాము, తేలుకాటు, జ్వరాలకు చికిత్స అందిస్తున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు
ఆంజనేయ కాంప్లెక్స్, భాగ్యనగర్, 2వ లేన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్ వద్దనాలో / ఛార్జీలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి భౌతికంగా స్వాధీనం తీసుకోబడినవి, వాటిని సెక్యూర్డు క్రెడిటర్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & ఎక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతి ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తము + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు తేది.31.01.2024 ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువ తెలుపబడినవి.

దర్శి బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు: శ్రీ షాహీర్ | సంప్రదించవలసిన ఫోన్ నెం.9533435678

1) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : 1. మెస్సర్స్ శ్రీ అంజనీపుత్ర ఎడ్యుకేషనల్ సొసైటి, దర్శి, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు సెక్రటరీ మరియు కరస్పాండెంట్, శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి, సత్రం వీధి, దర్శి. 2. శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి, తండ్రి : ఇ.బ్రహ్మారెడ్డి - సెక్రటరీ & కరస్పాండెంట్ చిరునామా : ఇ.సి.ఆర్. మోడల్ గ్రామం, చింతలపాలెం రోడ్, దర్శి-523247. 3. శ్రీ మూలే గోపాల్ రెడ్డి, తండ్రి : రత్తయ్య, డైరెక్టర్, చిరునామా : 14-215/1, అద్దంకి రోడ్, ఆటో నగర్, దర్శి-523247. 4. శ్రీ ఇస్తలమూడి రాజారామిరెడ్డి, తండ్రి : ఇ.బ్రహ్మారెడ్డి, ప్రెసిడెంట్, చిరునామా : 14-185, పూచలమిట్ట, అద్దంకి రోడ్, దర్శి. 5. శ్రీ ఇస్తలమూడి బ్రహ్మారెడ్డి, తండ్రి : సుబ్బారాయుడు, ఎగ్జిక్యూటివ్ మెంబర్, చిరునామా : 14-185, పూచలమిట్ట, అద్దంకి రోడ్, దర్శి. 6. శ్రీమతి ఇస్తలమూడి రమణమ్మ, భర్త : ఇ.బ్రహ్మారెడ్డి - ఎగ్జిక్యూటివ్ మెంబర్, చిరునామా : 14-185, పూచలమిట్ట, అద్దంకి రోడ్, దర్శి. 7. శ్రీమతి మూలే శ్యామల, భర్త : మూలే గోపాల్ రెడ్డి - ఎగ్జిక్యూటివ్ మెంబర్, చిరునామా : 14-215/1, అద్దంకి రోడ్, ఆటో నగర్, దర్శి-523247. 8. శ్రీమతి ఇస్తలమూడి రాగలత, భర్త : ఇస్తలమూడి చెన్నారెడ్డి - ఎగ్జిక్యూటివ్ మెంబర్, చిరునామా : ఇ.సి.ఆర్. మోడల్ గ్రామం, చింతలపాలెం రోడ్, దర్శి-523247. 9. శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి, తండ్రి : సుబ్బారాయుడు - ఎగ్జిక్యూటివ్ మెంబర్, చిరునామా : ఇ.సి.ఆర్. మోడల్ గ్రామం, చింతలపాలెం రోడ్, దర్శి-523247. 10. శ్రీమతి కొమ్మలనేని మాధవి హారిత, భర్త : శ్రీ ఇస్తలమూడి రాజారామిరెడ్డి - ఎగ్జిక్యూటివ్ మెంబర్, చిరునామా : 14-185, పూచలమిట్ట, అద్దంకి రోడ్, దర్శి. 11. శ్రీ రాచ సూరిబాబు, తండ్రి : శ్రీ రామారావు, గరికపాలెం గ్రామం, కాకుమాను మండలం, గుంటూరు జిల్లా.

బకాయి మొత్తం : తేది: 31.12.2023 నాటికి రూ.8,81,11,560/- (అక్షరాలా ఎనిమిది కోట్ల ఎనభై ఒక్క లక్షల పదకొండు వేల ఐదు వందల అరవై రూపాయలు మాత్రమే) వర్తించని వడ్డీ (ఏదైనా ఉంటే) మరియు తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు ఖర్చులతో సహా.

స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1 : ప్రకాశం జిల్లా, దర్శి మండలం మరియు గ్రామం, పొదిలపాడు రోడ్డు, చలివేంద్రం, సర్వే నెం.216/2 & 216/3 లలోని 18392 చ.గ.లు విస్తీర్ణం గల భూమి మరియు స్కూల్ భవనము టైటిల్ డీడ్స్ సమాన నిష్పత్తిలో తనఖా ఉంచబడిన మెస్సర్స్ శ్రీ అంజనీపుత్ర ఎడ్యుకేషనల్ సొసైటీ వారికి చెందినది. (దర్శి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టర్డు కాబడిన అమ్మకపు దస్తావేజు నెం.368/2001, తేది.30-03-2001 మరియు దస్తావేజు నెం.369/2001, తేది.30-03-2001 ప్రకారం) హద్దులు : తూర్పు : సర్వే నెం.216/4 లోని దర్శి - అంజనీపుత్ర ఎడ్యుకేషనల్ సొసైటీ, సెక్రటరీ మరియు కరస్పాండెంట్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న ఇస్తలమూడి చెన్నారెడ్డి గారి స్థలము, దక్షిణం : దారం లక్ష్మిరెడ్డి గారి భూమి, పడమర : వీరం రెడ్డి సుబ్బారెడ్డి గారి భూమి, ఉత్తరం : సావిత్రమ్మ గారి భూమి.

రిజర్వు ధర : రూ.4,40,10,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.44,01,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.4,41,000/-

ఆస్తి నెం.2 : దర్శి, పూచలమిట్ట, సమీప డోర్ నెం.14-185లో, సర్వే నెం.68/1బి2 వద్ద సుమారు 204.44 చ.గ.లు విస్తీర్ణం గల సెమీ-అర్బన్ ఖాళీ స్థలము మరియు రెసిడెన్షియల్ గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ భవనము టైటిల్ డీడ్స్ సమాన నిష్పత్తిలో తనఖా ఉంచబడిన శ్రీ ఇస్తలమూడి రాజా రామిరెడ్డి, తండ్రి : బ్రహ్మారెడ్డి గారికి చెందినది. (దర్శి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టర్డు కాబడిన అమ్మకపు దస్తావేజు నెం.3394/2014, తేది.27-09-2014 ప్రకారం) హద్దులు : తూర్పు : మారం శ్రీనివాసరెడ్డి గారి మిగిలిన స్థలము, దక్షిణం : కొండ బాట మరియు ఎమ్.శ్రీనివాసరెడ్డి, పడమర : 18 అడుగులు వెడల్పు రోడ్డు, ఉత్తరం : ఇ.మాధవి హారిత గారి స్థలము (ఈ సర్వే నెం.లోని).

రిజర్వు ధర : రూ.43,00,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.4,30,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.43,000/-

ఆస్తి నెం.3 : ప్రకాశం జిల్లా, దర్శి మండలం మరియు గ్రామం, రవీతేజ సెంటరుకు తూర్పు వైపున సమీప డోర్ నెం.14-410, సర్వే నెం.340/3బి వద్ద 203.25 చ.గ.లు విస్తీర్ణం గల సెమీ-అర్బన్ రెసిడెన్షియల్ ఖాళీ స్థలము మరియు అందలి రెసిడెన్షియల్ గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ భవనము సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన టైటిల్ డీడ్స్ శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి గారికి చెందిన ఆస్తి (దర్శి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టర్డు కాబడిన అమ్మకపు దస్తావేజు నెం.1710/2014, తేది.01-07-2014 ప్రకారం) హద్దులు : తూర్పు : రోడ్డు, దక్షిణం : చిట్యాల లక్ష్మీనారాయణ రెడ్డి మరియు ఇతరుల స్థలము, పడమర : గోగు వెంకయ్య గారి భూమి, ఉత్తరం : ప్లాటు నెం.65 లోని పి.వెంకట రెడ్డి గారి స్థలము.

రిజర్వు ధర : రూ.36,45,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,64,500/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.37,000/-

ఆస్తి నెం.4 : ఎ) దర్శి మండలం, చలివేంద్రం గ్రామం, సర్వే నెం.217/1లోని సుమారు మొత్తం ఎ.2.00 సెంట్లు ఖాళీ స్థలము టైటిల్ డీడ్స్ సమాన నిష్పత్తిలో తనఖా ఉంచబడిన మెస్సర్స్ శ్రీ అంజనీపుత్ర ఎడ్యుకేషనల్ సొసైటీ వారికి చెందినది. (దర్శి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టర్డు కాబడిన అమ్మకపు దస్తావేజు నెం.269/2001, తేది.14-03-2001 ప్రకారం) హద్దులు : తూర్పు : రోడ్డు, దక్షిణం : తెల్లాకుల మోహన రావు మరియు ఇతరుల భూమి, పడమర : మెస్సర్స్ అంజనీపుత్ర ఎడ్యుకేషనల్ సొసైటీ, సెక్రటరీ మరియు కరస్పాండెంట్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి గారికి చెందిన సర్వే నెం.216/4 లోని స్థలము, ఉత్తరం : మెస్సర్స్ అంజనీపుత్ర ఎడ్యుకేషనల్ సొసైటీ, సెక్రటరీ మరియు కరస్పాండెంట్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి గారికి చెందిన సర్వే నెం.217/1 లోని స్థలము.

పై హద్దుల మధ్య దర్శి మండలం, చలివేంద్రం గ్రామం, సర్వే నెం.217/1 లోని ఎ.2.00 సెంట్లు విస్తీర్ణం ఖాళీ స్థలము గా గల ఆస్తి.

రిజర్వు ధర : రూ.39,37,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,93,700/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.40,000/-

బి) దర్శి మండలం, చలివేంద్రం గ్రామం, సర్వే నెం.217/1లోని సుమారు మొత్తం ఎ.3.96 సెంట్లు ఖాళీ స్థలము టైటిల్ డీడ్స్ సమాన నిష్పత్తిలో తనఖా ఉంచబడిన మెస్సర్స్ శ్రీ అంజనీపుత్ర ఎడ్యుకేషనల్ సొసైటీ వారికి చెందినది. (దర్శి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టర్డు కాబడిన అమ్మకపు దస్తావేజు నెం.270/2001, తేది.14-03-2001 ప్రకారం) హద్దులు : తూర్పు : రోడ్డు కొంతమేర మరియు మెస్సర్స్ అంజనీపుత్ర ఎడ్యుకేషనల్ సొసైటీ, సెక్రటరీ మరియు కరస్పాండెంట్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి గారికి చెందిన సర్వే నెం. 217/1 లోని స్థలము కొంతమేర, దక్షిణం : తెల్లాకుల మోహన రావు మరియు ఇతరుల భూమి, పడమర : అనాధీనం భూమి, ఉత్తరం : పొలం సావిత్రమ్మ మరియు అనాధీనం గార్ల భూమి.

పై హద్దుల మధ్య దర్శి మండలం, చలివేంద్రం గ్రామం, సర్వే నెం.217/1 లోని ఎ.3.96 సెంట్లు విస్తీర్ణం ఖాళీ స్థలము గా గల ఆస్తి.

సి) దర్శి మండలం, చలివేంద్రం గ్రామం, సర్వే నెం.216/4లోని సుమారు మొత్తం ఎ.1.30 సెంట్లు ఖాళీ స్థలము టైటిల్ డీడ్స్ సమాన నిష్పత్తిలో తనఖా ఉంచబడిన మెస్సర్స్ శ్రీ అంజనీపుత్ర ఎడ్యుకేషనల్ సొసైటీ వారికి చెందినది. (దర్శి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టర్డు కాబడిన అమ్మకపు దస్తావేజు నెం.270/2001, తేది.14-03-2001 ప్రకారం) హద్దులు : తూర్పు : అనాధీనం భూమి, దక్షిణం : అనాధీనం భూమి, పడమర : వీరం రెడ్డి నరసయ్య గారి భూమి, ఉత్తరం : అనాధీనం భూమి.

పై హద్దుల మధ్య దర్శి మండలం, చలివేంద్రం గ్రామం, సర్వే నెం.216/4 లోని ఎ.1.30 సెంట్లు విస్తీర్ణం ఖాళీ స్థలము గా గల ఆస్తి.

రిజర్వు ధర : రూ.96,57,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.9,65,700/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.97,000/-

ఆస్తి నెం.5 : ప్రకాశం జిల్లా, దర్శి మండలం, చింతలపాలెం, ఇసిఆర్ మోడల్ గ్రామం, వార్డు నెం.14, సర్వే నెం.726/1, 726/2 వద్ద 4 ప్లాట్ నెం.లు 36, 37, 73, 74లో (ప్రతి ప్లాట్ విస్తీర్ణం 165 చ.గ.లు) 660.00 చ.గ.ల విస్తీర్ణంలో సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన టైటిల్ డీడ్స్ సెమీ-అర్బన్ నివాస ఖాళీ స్థలము మరియు ఉండగల నివాస క్రింది అంతస్తు భవనం శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి గారికి చెందినది. (దర్శి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టర్డు కాబడిన అమ్మకపు దస్తావేజు నెం.4917/2018, తేది.12.07.2018 మరియు రెండవ దస్తావేజు నెం.4928/2018, తేది.12.07.2018 ప్రకారం). హద్దులు : తూర్పు : 33 అ. వెడల్పు రోడ్డు-ఈ వైపు 66 అ., దక్షిణం : 33 అ. వెడల్పు రోడ్డు -ఈ వైపు 90 అ., పడమర : 33 అ.ల వెడల్పు రోడ్డు-ఈ వైపు 66 అ., ఉత్తరం : ప్లాట్ నెం.35 మరియు 75 యొక్క స్థలం-ఈ వైపు 90 అ.

రిజర్వు ధర : రూ.64,64,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.6,46,400/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.65,000/-

ఆస్తి నెం.6 : చింతలపాలెం గ్రామమునకు దక్షిణ ముఖంగా, దర్శి, ఇసిఆర్ మోడల్ గ్రామం, వార్డు నెం.14, సర్వే నెం.726, సబ్ డివిజన్ చేసిన తరువాత 726/5బి వద్ద ప్లాట్ నెం.లు 389, 390, 420, 421లో 1214.48 చ.గ.ల విస్తీర్ణంలో సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన టైటిల్ డీడ్స్ సెమీ అర్బన్ నివాస డిటిసిపి వారు ఆమోదించిన 4 ఖాళీ ప్లాట్స్ శ్రీమతి మూలే శ్యామల భర్త: మూలే గోపాలరెడ్డి గారికి చెందినవి. (దర్శి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టర్డు కాబడిన అమ్మకపు దస్తావేజు నెం.3931/2015, తేది.16.07.2015 ప్రకారం). ఐటమ్ ఎ: ప్లాట్ నెం.389నకు హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.421 యొక్క స్థలం-ఈ వైపు 33 అ., దక్షిణం : ప్లాట్ నెం.390 యొక్క స్థలం (ఐటమ్ నెం.బి) -ఈ వైపు 70 అ., పడమర : 33 అ.ల రోడ్డు-ఈ వైపు 33 అ., ఉత్తరం : ప్లాట్ నెం.388 యొక్క స్థలం-ఈ వైపు 70 అ. ఈ పై హద్దులలో ప్లాట్ నెం.389 యొక్క ఖాళీ స్థలం విస్తీర్ణం 256.66 చ.గ.లు. ఐటమ్ బి: ప్లాట్ నెం.390నకు హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.420 యొక్క స్థలం-ఈ వైపు 33 అ., దక్షిణం : 33 అ.ల రోడ్డు -ఈ వైపు 70 అ., పడమర : 33 అ.ల రోడ్డు-ఈ వైపు 33 అ., ఉత్తరం : ప్లాట్ నెం.389 యొక్క స్థలం (ఐటమ్ నెం.ఎ) -ఈ వైపు 70 అ. ఈ పై హద్దులలో ప్లాట్ నెం.390 యొక్క ఖాళీ స్థలం విస్తీర్ణం 256.66 చ.గ.లు. ఐటమ్ సి: ప్లాట్ నెం.420నకు హద్దులు : తూర్పు : 40 అ.ల రోడ్డు-ఈ వైపు 35.90 అ., దక్షిణం : 33 అ.ల రోడ్డు -ఈ వైపు 100.90 అ., పడమర : ప్లాట్ నెం.390 యొక్క స్థలం (ఐటమ్ నెం.బి)-ఈ వైపు 33 అ., ఉత్తరం : ప్లాట్ నెం.421 యొక్క స్థలం (ఐటమ్ నెం.డి) -ఈ వైపు 87 అ. ఈ పై హద్దులలో ప్లాట్ నెం.420 యొక్క ఖాళీ స్థలం విస్తీర్ణం 358.47 చ.గ.లు. ఐటమ్ డి: ప్లాట్ నెం.421నకు హద్దులు : తూర్పు : 40 అ.ల రోడ్డు-ఈ వైపు 35.90 అ., దక్షిణం : ప్లాట్ నెం.420 యొక్క స్థలం (ఐటమ్ నెం.సి) -ఈ వైపు 87 అ., పడమర : ప్లాట్ నెం.389 యొక్క స్థలం (ఐటమ్ నెం.ఎ)-ఈ వైపు 33 అ., ఉత్తరం : ప్లాట్ నెం.422 యొక్క స్థలం -ఈ వైపు 73 అ. ఈ పై హద్దులలో ప్లాట్ నెం.421 యొక్క ఖాళీ స్థలం విస్తీర్ణం 343.69 చ.గ.లు.

రిజర్వు ధర : రూ.39,88,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,98,800/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.40,000/-

2) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : 1) మెస్సర్స్ శ్రీ లక్ష్మి ఏజెన్సీస్ ఏకైక ప్రొప్రయిటర్ శ్రీ మూలె గోపాల్ రెడ్డి, ఇంటి నెం.14-215/1, పూచలమిట్ట, అద్దంకి రోడ్డు, దర్శి మండలం, ప్రకాశం జిల్లా-523247. 2) శ్రీ మూలే గోపాల రెడ్డి, తండ్రి. మూలే రత్తయ్య, చిరునామా-1 : సర్వే నెం. 726/1, 726/2, ప్లాట్ నెం.లు 29, 30, 80 & 81, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామం వెంచర్, దక్షిణం వైపు ఏరియా దగ్గర నుండి చింతలపాలెం రోడ్డు, దర్శి (గ్రామం & మండలం), ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523247. చిరునామా-2 : డి.నెం.14/215/1, ఆటోనగర్ దగ్గర, అద్దంకి రోడ్డు, పూచలమిట్ట, దర్శి గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా-523247. 3) శ్రీ ఇస్తలమూడి చెన్నా రెడ్డి, తండ్రి. బ్రహ్మా రెడ్డి, చిరునామా-1 : 14-171ఎ, పూచలమిట్ట, దర్శి గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా-523271. చిరునామా-2 : సర్వే నెం.726/1, 726/2, ప్లాట్ నెం.లు 36, 37, 73 & 74, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామం వెంచర్, దక్షిణం వైపు ఏరియా దగ్గర నుండి చింతలపాలెం రోడ్డు, దర్శి (గ్రామం & మండలం), ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523247. 4) శ్రీ ఇస్తలమూడి రాజా రామి రెడ్డి, తండ్రి. బ్రహ్మా రెడ్డి చిరునామా-1 : డి.నెం.2-58, రెడ్డి పాలెం, పైడిపాడు, ప్రకాశం జిల్లా-523271. చిరునామా-2 : ప్లాట్ నెం.1, సర్వే నెం.68/1బి2, డి.నెం.4-185 దగ్గర, పూచలమిట్ట, దర్శి గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా-523247. 5) శ్రీమతి మూలే శ్యామల, భర్త. మూలే గోపాల రెడ్డి, చిరునామా : సర్వే నెం.726/1, 726/2, ప్లాట్ నెం.లు 29, 30, 80 & 81, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామం వెంచర్, దక్షిణం వైపు ఏరియా దగ్గర నుండి చింతలపాలెం రోడ్డు, దర్శి (గ్రామం & మండలం), ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523247.

బకాయి మొత్తం : తేది.31.12.2023 నాటికి రూ.1,07,95,160/-(అక్షరాలా ఒక కోటి ఏడు లక్షల తొంభై ఐదు వేల నూట అరవై రూపాయలు మాత్రమే) + వర్తించని వడ్డీ (ఏదైనా ఉంటే) మరియు తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు ఖర్చులతో సహా.

స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు

ఆస్తి-1 : ప్రకాశం జిల్లా, దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామము యొక్క సర్వే నెం.726/5బి వద్ద గల, ప్లాటు నెం.లు.426, 427, 428, 429, 430, 431, 440, 441, 442 & 443 సంఖ్యల మొత్తము 2274.99 చ.గ.లు విస్తీర్ణం గల సెమీ-అర్బన్ నివాసయోగ్యమైన ఖాళీ స్థలము శ్రీమతి మూలే శ్యామల, భర్త. ఎమ్. గోపాల్ రెడ్డి గారికి చెందిన (రిజిస్టర్డ్ అమ్మకము దస్తావేజు తేది.16.07.2015, దస్తావేజు నెం.3931/2015, ఎస్.ఆర్.ఓ దర్శి వారి ప్రకారం) సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఆస్తి.

ఐటమ్-1 : ప్రకాశం జిల్లా, దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామము యొక్క సర్వే నెం.726/5బి వద్ద గల, ప్లాటు నెం.426 సంఖ్య 252.00 చ.గ.లు విస్తీర్ణం గల సెమీ-అర్బన్ నివాసయోగ్యమైన ఖాళీ స్థలము శ్రీమతి మూలే శ్యామల, భర్త. ఎమ్. గోపాల్ రెడ్డి గారికి చెందిన (రిజిస్టర్డ్ అమ్మకము దస్తావేజు తేది.16.07.2015, దస్తావేజు నెం.3931/2015, ఎస్.ఆర్.ఓ దర్శి వారి ప్రకారం) సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఆస్తి హద్దులు : తూర్పు : 40 అ.ల రోడ్డు-ఈ భాగము 35.9 అ.లు, దక్షిణం : ప్లాట్ నెం.427 యొక్క స్థలం-ఈ భాగము 76.6 అ.లు, పడమర : 33 అ.ల రోడ్డు-ఈ భాగము 33 అ.లు, ఉత్తరం : 33 అ.ల రోడ్డు-ఈ భాగము 61.9 అ.లు.

ఐటమ్-2 : ప్రకాశం జిల్లా, దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామము యొక్క సర్వే నెం.726/5బి వద్ద గల, ప్లాటు నెం.427 సంఖ్య 303.00 చ.గ.లు విస్తీర్ణం గల సెమీ-అర్బన్ నివాసయోగ్యమైన ఖాళీ స్థలము శ్రీమతి మూలే శ్యామల, భర్త. ఎమ్. గోపాల్ రెడ్డి గారికి చెందిన (రిజిస్టర్డ్ అమ్మకము దస్తావేజు తేది.16.07.2015, దస్తావేజు నెం.3931/2015, ఎస్.ఆర్.ఓ దర్శి వారి ప్రకారం) సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఆస్తి హద్దులు : తూర్పు : 40 అ.ల రోడ్డు-ఈ భాగము 35.9 అ.లు, దక్షిణం : ప్లాట్ నెం.428, 443 యొక్క స్థలం-ఈ భాగము 88.8 అ.లు, పడమర : 33 అ.ల రోడ్డు-ఈ భాగము 33 అ.లు, ఉత్తరం : ప్లాట్ నెం.426 యొక్క స్థలం-ఈ భాగము 75.6 అ.లు.

ఐటమ్-3 : ప్రకాశం జిల్లా, దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామము యొక్క సర్వే నెం.726/5బి వద్ద గల, ప్లాటు నెం.428 సంఖ్య 165.00 చ.గ.లు విస్తీర్ణం గల సెమీ-అర్బన్ నివాసయోగ్యమైన ఖాళీ స్థలము శ్రీమతి మూలే శ్యామల, భర్త. ఎమ్. గోపాల్ రెడ్డి గారికి చెందిన (రిజిస్టర్డ్ అమ్మకము దస్తావేజు తేది.16.07.2015, దస్తావేజు నెం.3931/2015, ఎస్.ఆర్.ఓ దర్శి వారి ప్రకారం) సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఆస్తి హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.443 యొక్క స్థలం-ఈ భాగము 33 అ.లు, దక్షిణం : ప్లాట్ నెం.429 యొక్క స్థలం-ఈ భాగము 45 అ.లు, పడమర : 33 అ.ల రోడ్డు-ఈ భాగము 33 అ.లు, ఉత్తరం : ప్లాట్ నెం.427 యొక్క స్థలం-ఈ భాగము 45 అ.లు.

ఐటమ్-4 : ప్రకాశం జిల్లా, దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామము యొక్క సర్వే నెం.726/5బి వద్ద గల, ప్లాటు నెం.429 సంఖ్య 183.33 చ.గ.లు విస్తీర్ణం గల సెమీ-అర్బన్ నివాసయోగ్యమైన ఖాళీ స్థలము శ్రీమతి మూలే శ్యామల, భర్త. ఎమ్. గోపాల్ రెడ్డి గారికి చెందిన (రిజిస్టర్డ్ అమ్మకము దస్తావేజు తేది.16.07.2015, దస్తావేజు నెం.3931/2015, ఎస్.ఆర్.ఓ దర్శి వారి ప్రకారం) సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఆస్తి హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.442 యొక్క స్థలం-ఈ భాగము 33 అ.లు, దక్షిణం : 33 అ.ల రోడ్డు-ఈ భాగము 65 అ.లు, పడమర : 33 అ.ల రోడ్డు-ఈ భాగము 33 అ.లు, ఉత్తరం : ప్లాట్ నెం.428 యొక్క స్థలం-ఈ భాగము 65 అ.లు.

